

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 202 శుక్రవారం 03- 05 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







## రేవంత్ రెడ్డిని ఇప్పుడు అరెస్ట్ చేస్తే మంచిది



**ఖమ్మం జిల్లా, జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు అరెస్ట్ చేస్తేనే మంచిదని, అప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు జైళ్లో ఉన్నట్లు అవుతుందని సీపీఐ అగ్రనేత నారాయణ వ్యాఖ్యానించారు. "జార?ండ్ ముఖ్యమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా జైళ్లో పెడితే మనకు మంచిదవుతుంది. బీజేపీకి అనుకూలంగా ఉన్న సీఎంలు దొంగలు అయినా వారు మంచివారే. కానీ వ్యతిరేకిస్తే మాత్రం వారిని జైలుకి పంపిస్తారు" అని నారాయణ మండిపడ్డారు. ఖమ్మం లోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ నారాయణ ఈ వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డిని కూడా జైలుకి పంపించాలని మోదీ చూస్తున్నారని నారాయణ అన్నా రు. దేశ ద్రోహం కింద మొదట అరెస్ట్ చేయాల్సి వస్తే మోడీని, రెండవ వ్యక్తిగా అమిత్ షాలను అరెస్ట్ చేయాలని నారాయణ మండిపడ్డారు. మరోవైపు కేసీఆర్‌పై కూడా మండిపడ్డారు. " కేసీఆర్ మాట్లాడుతున్నాడు నామా నాగేశ్వరరావును మంత్రిని చేస్తాడంట. ఈయనకే దిక్కు లేదు నామాను మంత్రిని చేస్తాడట. నరేంద్ర మోదీ దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రతి కార్యకర్త మన అభ్యర్థి. కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలి" అని నారాయణ ఓటర్లను కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ ఉపన్యాసం చూస్తూనే ఉన్నామని, మోదీ మూడవసారి ప్రధాని అయ్యి, 400 సీట్లు వస్తే భారతదేశం ఇలా ఉండదని అన్నారు. పూర్తి హిందూ దేశంగా మారుతుందని విమర్శించారు. ఇక దేశంలో ముస్లింలు అనే వారు ఉండరని, మూడవసారి మోదీ పాలన అలా ఉంటుందని అన్నారు.

## ఎమ్మెల్యేపై కేసు నమోదు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**



హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు అయింది. గత నెల 30న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారంలోప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని కాంగ్రెస్ నేత సదయ్య ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలయాల్సి ఉంది.





# ఉద్యమ గడ్డపై ఊపేవరిది




**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

వరంగల్ పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ పోటీల్లో నిలుస్తున్న అభ్యర్థుల్లో దినదినానికి ఉత్కంఠ పెరుగుతుందని స్వతంత్ర అభ్యర్థి బరిగెల శివ అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా తనకు కేటాయించబడ్డ హెల్మెట్ గుర్తుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. గెలుపోటములపై ప్రతిపార్టీ నాయకులది ఒకే స్వరంగా మండుటెండలో విస్తృతమైన ప్రచారాలు కొనసాగిస్తున్నారన్నారు. ప్రజాసేవ కంటే ప్రచారాలపై మోజేక్కువవుతుందని దుయ్యపట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు , పోలీస్ ఉన్నతాదికారులు ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్న విధులపట్ల బరిగెల శివ అభినందనలు కురిపించారు. వరంగల్ సంస్కృతికి పెట్టింది పేరుగా ప్రాచీన స్వభావం కలిగిన కట్టడాలన్ని నేటికీ టూరిస్టు ప్రాంతాలుగా వెలుగొందుతుండడం వరంగల్ చరిత్ర గొప్పతనమన్నారు. కాకతీయ రాజులు నిర్మించిన కట్టడాలలో వరంగల్ చరిత్ర దాగుందన్నారు. హైదరాబాద్ ప్రాంతంతో సమానమైన విస్తీర్ణం కలిగిన వరంగల్ అభివృద్ధిలో మాత్రం అందనంత దూరాన వెనుకబడిపోయిందన్నారు. ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలుస్తున్నందునే వరంగల్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలుపుబాటలో ఎన్నుకోబడిన రాజకీయ నాయకులు ప్రజాసేవను మరిచి ఆస్తుల పెంపకాలపై అత్యానంద భరితులై రాజకీయాల్లో కొనసాగుతున్నారని తీవ్రంగా విమర్శించారు. బినామీ ఆస్తులు కూడబెట్టుకోవడంలో రాటు తేలుతున్న ప్రజా నాయకులు దినదినం ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్నారన్నారు. పార్టీలగుర్తింపు లేకుండా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే సాహసం ఏరాజకీయ నాయకులకు లేదన్నారు. ఒంటిదుస్తులు మార్చినంత సులభంగా పార్టీలు మారుతున్న రాజకీయ నేతలను ఉద్యమాలే ఊపిరిగా స్థాపించబడ్డ వరంగల్ ఉద్యమగడ్డ అలాంటి మోసపూరితమైన నాయకులను మోస్తున్నందుకు సిగ్గుపడుతుందన్నారు. వరంగల్ రాజకీయాల్లో ఎంతోమంది నాయకులు ప్రజల్ని నయవంచనకు గురిచేస్తున్నారని కలతచెందారు. చెక్కుచెదరని రాజకీయ నాయకుల కన్నా మోసపూరితమైన రాజకీయ నాయకులె ఎక్కువగా తయారవుతున్నారన్నారు. వరంగల్ చరిత్రను మరచి ఎన్నికల అనగానే ప్రచారాలహోరు కొనసాగిస్తూ ప్రజలపై కపటప్రేమ చూపిస్తున్నారన్నారు. వందల,వేల కోట్లకు పరిగెడుతున్న రాజకీయ నాయకుల జీవితాలను గమనిస్తుంటే ఉమ్మడి వరంగల్ జిల్లా భావితర భవిష్యత్తేమోగానీ రాజీపడని పోరాటయోధులంతా అధికార రాజకీయాల వైపు తలొగ్గుతున్నారన్నది చూస్తుంటే నేటి కపటపూరిత కసాయి రాజకీయాదారుల చేతుల్లో బలప్రయోజకులుగా తయారవుతున్నారన్నారు. నీచమైన రాజకీయాల కన్నా వరంగల్ శ్రేయస్సు చాలా ప్రామాణికమని దానిని బలపరచడంకోసం ఉమ్మడి వరంగల్ పార్లమెంట్ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు.

- గెలుపుపై అన్ని పార్టీలది ఒకటే ధీమా.
- అధికార పార్టీకి ఎక్కువ అవకాశమా?
- స్వతంత్ర అభ్యర్థి బరిగెల శివపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం.
- పోలింగ్ దగ్గర పడుతున్న వేళ అభ్యర్థుల్లో ఒకటే ఉత్కంఠ.
- హామీలే... హామీలు.. అమలుపై ఎవ్వరడుగరు.
- ప్రశ్నించడం పూర్తిగా మానేసిన మేధావులు.
- విద్యార్థి సంఘాల ఉద్యమాలకు విలువెక్కడ.
- గెలుపుపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై లేదు.
- మోసగాళ్లు రాజ్యమేలుతున్నారంటే మేధావులు మౌనంగున్నట్టేనా!.
- మండుటెండలో విస్తృతంగా ప్రచారాలు.
- నేటీ రాజకీయాల్లో సేవాలక్ష్యంపై చూపులేనొల్లెందరో.. బరిగెల శివ

## మోదీ పాలనలో దేశం చల్లగా ఉంది

**సిద్దిపేట జిల్లా, అక్షరన్యూస్ :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఏకిపారేస్తున్నారు. గురువారం కుక్నూర్ పల్లి మండల కేంద్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునందన్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితతో పాటు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కూలీల కు ఉపాధి హామీ పథకం కింద 157 రూపాయలు ఇస్తే మోదీ ప్రభుత్వం వచ్చాక 300 రూపాయలు ఉపాధి హామికింద డబ్బులు పెంచడం జరిగిందన్నారు. "మీ ఎమ్మెల్యే కేసీఆర్‌ను మీరు టీవీలో చూసి సంతోషపడాలి తప్ప ఇంతవరకు ఆయన మీ దగ్గరకు రాలేదు. బతుకమ్మ ఆడితే పైసలు వస్తలేవని చెల్లె ఢిల్లీ పోయి సారా దుకాణం దందా మొదలుపెట్టింది" అంటూ కవితపై సెటైర్ విసిరారు. రేవంత్ రెడ్డిని నమ్మి గెలిపించుకుంటే 4వేల పెన్షన్ ఇంతవరకు రాలేదని విమర్శించారు. చె య్యి గుర్తుకు ఓటు వేస్తే తల మీద మొండి చెయ్యి పెట్టారు కానీ ఇచ్చిన మాట నిలబెట్టుకో లేదన్నారు. సూటుకేసుల ఆశతో వెంకట్రామిరెడ్డి వెంట హరీష్ రావు తిరుగుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 10 సంవత్సరాల మోదీ పాలనలో దేశం చల్లగా ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బాంబుల వర్షం కురుస్తదని ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు వ్యాఖ్యలు చేశారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు

- గాడిన పడుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ.
- కాంగ్రెస్ పగ్గాలు చేపట్టే నాటికి రూ.వేల కోట్ల లోటు .
- మైనస్ రూ.3,960 కోట్ల ఆర్థిక స్థితిని గట్టెంక్కించిన ఉప ముఖ్యమంత్రి.
- అడుగడుగునా ఆర్థికశాఖలో సవాళ్లు.. అన్నింటికినీ అధిగమించేలా భట్టి విక్రమార్క చర్యలు
- జనం మెచ్చేలా పథకాల అమలు.
- రూపాయిరూపాయి పోగేసి ప్రజలకందిస్తున్న వైనం .
- ఇందిరమ్మ రాజ్యం.. సకల జన సౌభాగ్యం
- ఇదే మా నినాదమంటున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

పదేళ్ల కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయింది. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరే నాటికి రాష్ట్ర ఖజానా పూర్తిగా ఒట్టిపోయింది. ఇంకా చెప్పాలంటే దివాళా అంచున ఉంది. అంకెల్లో చెప్పాలంటే.. తెలంగాణ రాష్ట్ర బొక్కసంలో మైనస్ 3,960 కోట్ల రూపాయల లోటు ఉంది. ఈ అంకెలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యానే అధికారికంగా ధృవీకరించింది. ఇలాంటి స్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడంతో పాటు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నిల హామీలైన ఆరు గ్యారం టీలను ప్రజలకు అందించాల్సిన గురుతర భాధ్యతను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఉంచింది. అత్యంత కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతి తక్కువ సమయంలోనే గాడిలోకి తెచ్చారు. వేల కోట్ల ఆర్థిక లోటును అధిగమిస్తూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల రూపంలో రూ. 26, 374 కోట్లను చెల్లించడం ఆర్థిక వ్యవస్థపై భట్టి విక్రమార్కకు ఉన్న పరిపూర్ణ అవగాహనకు నిదర్శనం అని చెప్పాలి. ఒక వైపు అప్పులు, వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. రైతు భరోసాకు రూ. 5, 575 కోట్లు, చేయూత పేరుతో ఇస్తున్న పింఛన్లకు రూ. 3840

2లో..

## బీజేపీ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషా లు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపా రు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై 48 గంటల పాటు ఈసీ నిషేధం విధించింది. ఇవాళ రాష్ట్రంలో, దేశంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణయాలు దానికి అను గుణంగా జరిగిన నియామకాలు, స్వయం ప్రతిపత్తి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నట్లు స్పష్ట మవుతుంది. చివరకు..ఎన్నికల కమిషన్ కూడా బీజేపీ కనుసన్నల్లో నడుస్తోంది. ఇందులో ఎలాంటి రెండో ఆలోచన, అభిప్రాయం తమకు లేదు. దేశంలో బీజేపీ వాళ్లు జాతులు, మతాల ఆధారంగా..

2లో..

# విధ్వంసం నుంచి వికాసం వైపు

మొదటిపేజీ తరువాయి

కోట్లు, ఇలా అన్నింటికి కలిపి ఈ నాలుగు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 66,507 కోట్లను వెచ్చించింది. రూపాయిరూపాయి పోగేస్తూ.. ఒక ఇంటి పెద్ద కుటుంబాన్ని నడిపినట్లుగా, జమాఖర్చుల పద్దులను జాగ్రత్తగా గమనిస్తూ.. దుబారా ఎక్కడ జరుగుతోందో తెలుసుకుంటూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. అవసరాలకన్నా తక్కువగా ఖర్చు చేస్తూ.. ఖజానాను కాపాడుతున్నారు. రాష్ట్ర సంపద ప్రజలకే చెందేలా చేయాలన్న కృత నిశ్చయంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అడుగులేస్తున్నారు. భట్టి విక్రమార్క పాటిస్తున్న పొదుపు మంత్రం, ఆర్థిక క్రమశిక్షణ వల్ల రాబోయో రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయని అటు ఆర్థిక నిపుణులు, ఇటు మేధావులు అంటున్నారు. ధరల్లో భారీ వ్యత్యాసాలు లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే పెద్ద ఇబ్బందుఉ ఉండవ ని సామాన్యులు చెబుతున్నారు. ధరలు పెంచకుండా, సామా న్యులపై ఆదనపు భారం మోపకుండా భట్టి విక్రమార్క ఎలా ంటి చర్యలు చేపడతారో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

# బీజేపీ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి

ప్రధాని, హెూం మంత్రి మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన, విద్వేషాన్ని రెచ్చగొట్టేలా దారుణమైన వ్యాఖ్యలు చేసినా, ప్రత్యర్థ పార్టీలను బీజేపీ నాయకులు బండబూతులు తిడుతున్నా.. వాళ్ల బీజేపీ4ఇండియా అఫిషియల్ ట్విట్టర్ ముస్లింలపై విషం చిమ్ముతూ.. ప్రచారం చేస్తున్నా ఒక్క చర్య లేదు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు అని కేటీఆర్ తెలిపారు.

**మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం**

ఇటీవలే మోదీ దారుణంగా మాట్లాడారు. ఈ దేశంలో ముస్లింలే ఎక్కువ పిల్లలు కంటారని, వేరే వారు అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు దోచి, పంచి పెడుతారని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే దాదాపు 25 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కానీ కనీసం మోదీకి నోటీసు కూడా ఇవ్వలేదు. చర్యలు తీసుకోవడం లేదు. మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులు జారీ చేశారు. మోదీ వ్యాఖ్యలపై నడ్డా జవాబు ఇవ్వాలని తలాతోక లేని నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు.

# జగన్ ఎవరికి, ఎంతమందికి దత్తపుత్రుడో చెప్పాలి



**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎవరికి, ఎంతమందికి దత్తపుత్రుడో చెప్పాలని, న్యాయ ప్రక్రియ అడ్డుకోవడం దురదృష్టకరమని తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంధ్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీ లో మీడియా తో మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ) సీఎంగా ఉన్నప్పుడు అఫిడవిట్‌లో ప్రకటించింది రూ. 18 లక్షల నగదు, 22 ఎకరాల భూమి, బంజారాహిల్స్‌లో ఇంటి స్థలం అన్ని కలిపి మొత్తం ఆస్తి రూ. 2 కోట్లు మాత్రమేనని అన్నారు.జగన్మోహన్ రెడ్డి తన అఫిడవిట్‌లో బెంగుళూరు ప్యాలెస్, హైదరాబాద్ లోని 40 బెడ్ రూమ్‌ల ఇల్లు, సాక్షి ఆఫీస్ చూపెట్టలేదని కనకమేడల రవీంధ్రకుమార్ అన్నారు. బినామీ ఆస్తులు, ఇంకా బహిరంగంగా ఉన్న ఇళ్లులు చూపెట్టలేదని ఆరోపించారు. తండ్రి వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు జగన్ రూ. 43 వేల కోట్ల అవినీతి చేస్తే, ఈ ఐదు ఏళ్లు అధికారంలో ఉన్న జగన్ ఇంకా ఎన్ని రెట్లు సంపదించారోన ని ఆయన అన్నారు. జగన్ దృష్టిలో ప్రతిపక్ష పార్టీలు ఉండకూడని కనకమేడల రవీంధ్రకుమార్ అన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు తేదీ పొడిగింపు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు తేదీని ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. మే 4వ తేదీ వరకు ఫెయిలైన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇంటర్ ఫలితాలు విడుదలైన రోజు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీ మే 2వ తేదీతో ముగిసింది. కానీ విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు పరీక్ష ఫీజు చెల్లింపు తేదీని మే 4వ తేదీ వరకు పొడిగించారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి నిర్వహిస్తారు. ఫస్టియర్‌కు ఉదయం 9 నుంచి మ. 12 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు మ. 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# ఎన్నారైలు ఎన్నికలను ప్రభావితం చేయగలరా?




**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు కీలకంగా మారారు. వారు తమ సొంత ఊళ్లకు వచ్చి ప్రచారంలో పాల్గొంటున్నారు. అన్ని రకాలుగా పార్టీలను ఆకట్టుకునేలా ఎన్ఆర్ఐలు రంగంలోకి దిగారు. ఉన్నత ఉద్యోగాలతో పాటు వ్యాపారాలు చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన అనేక మంది విదేశాల్లో స్థిరపడిపోయారు. వాళ్లకు ఇక్కడ ఓటు హక్కు కూడా లేదు. అయితే తాము అభిమానించే పార్టీ ఏపీలో అధికారంలోకి రావాలని భావించి ఎన్నికలకు ముందుగానే ఆంధ్రప్రదేశ్ కు చేరుకున్నారు. వారికి పరిచయం ఉన్న కుటుంబాలు, గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఫలానా పార్టీకి మద్దతిస్తే జరిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్నారు.

**సంఘాలుగా విడిపోయి**

అమెరికాలాంటి అగ్రరాజ్యంలోనూ సామాజికవర్గం పరంగా అక్కడ సంఘాలు ఏర్పడిన సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తానా ఇక్కడ ఒక పార్టీకి మద్దతిస్తుండగా, అటా మరొక పార్టీకి మద్దతిస్తూ తమ సామాజికవర్గం ఇక్కడ అధికారంలోకి రావాలని కోరుకుంటుంది. అక్కడి నుంచే సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారు ఎక్కువగా ఉన్నారు. తమ పార్టీలకు ఓటేయాలని అక్కడి నుంచే ప్రచారం చేసే వారు కొందరైతే వ్యాపారాలకు కుటుంబ సభ్యులకు అప్పగించారు.. ఉద్యోగాలకు సెలవులు పెట్టి మరికొందరు ఆంధ్రప్రదేశ్ కు వచ్చి ఇక్కడ పార్టీల గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. ఎన్ఆర్ఐల మాటకు విశ్వసనీయత ఉంటుందని పార్టీలు కూడా నమ్ముతాయి.

**అమెరికా వంటి దేశాల్లో**

అందుకే వారికి రెడ్ కార్పెట్ వేస్తారు. ఏపీలో ఉన్న టీడీపీ, వైసీపీకి అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి చోట్ల పార్టీ శాఖలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. లేకుంటే అధినేత పుట్టిన రోజు ఇలా విదేశాల్లోనూ పార్టీ జెండా ఎగిరేలా చర్యలు తీసుకుంటూ ప్రపంచం దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ తమకు అనుకూలమైన పార్టీ అధికారంలోకి వస్తే విదేశాలలో ఉన్న వారికి ప్రత్యేకంగా ఏమీ లాభం లేకపోయినా స్వగ్రామంలో కొంత పట్టు ఉంటుందన్న ఆలోచన ఎన్నారైలు ఎక్కువమంది రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారు. ఇందులో టీడీపీ ఒకింత ముందంజలో ఉందనే చెప్పాలి.

**రెండు పార్టీలకు చెందిన**

ఇప్పటికే టీడీపీకి చెందిన ఎన్నారైలు గ్రామాలకు వెళ్లిపోయి ప్రచారాన్ని చేస్తున్నారు. అవసరమైతే కష్టమైన నియోజకవర్గాల్లో అభ్యర్థులకు ఆర్థిక సాయం కూడా వెనుకాడటం లేదు. టీడీపీకి చెందిన ఎన్నారైల సమావేశంలో కోమటి జయరాం చేసిన వ్యాఖ్యలు ఇటీవల వివాదం అయిన సంగతిని కూడా చూశాం. ఈరోజు వైసీపీ తరపున ఎన్నికల ప్రచారంలో ఎన్నారైలు పాల్గొంటున్నారు. ఏపీ వై నీడ్స్ జగన్ పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. అభివృద్ధి, సంక్షేమంపై ఎన్నారైల ప్రచారం చేశారు. మొత్తం నాలుగు బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నారై బృందాల పర్యటన నేటి నుంచి సాగనుంది. మరి ఎన్ఆర్ఐలు ఏ మేరకు ఈ ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేస్తారని చూడాల్సి ఉంది.

# శిష్యులకు కూడా "కాలం" కలిసిరాదా?



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పాలకులు ఎంత సమర్థులు అయినా కాలం కలిసి వస్తేనే ప్రజలు, పాలకులు సంతోషంగా ఉంటారు. వనరులు పెరుగుతాయి. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కాలం కలిసిరానప్పుడు ఎంత చేసినా పాలకుల శ్రమ వృథా అవుతోంది. అప్పులు పెరుగుతాయి. ప్రభుత్వ ఆదాయం పడిపోతుంది. చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు పదేళ్లు రాష్ట్రం కరువుతో కొట్టుమిట్టాడింది. తాగు, సాగునీటి కొరతతో ప్రజలు అల్లాడారు. కరెంటు కోతలతో పరిశ్రమలు నష్టాల్లో కూరుకుపోయాయి. అందుకే చంద్రబాబు పాలన అంటేనే కరువు అని అంతా భావిస్తున్నారు. బాబు వస్తే కరువు వస్తుందంటారు. బాబు, కరువు కవల పిల్లలు అని వైఎస్ఆర్, జగన్ లాంటి వాళ్లు విమర్శిస్తూనే ఉండేవారు. చంద్రబాబు తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు. ఆయన ప్రమాణస్వీకారం రోజే భారీ వర్షాలు కురిశాయి. దీంతో వరణుడు కాంగ్రెస్‌లో చేరారన్న ప్రచారం ఆ పార్టీ నాయకులు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పదేళ్లు మంచి వర్షాలే కురిశాయి.

**చంద్రబాబు శిష్యులదీ అంతే**

కరువు అంటేనే తెలంగాణ ప్రజలకు గుర్తొచ్చేది చంద్రబాబు పాలన. విభజన ఏపీకి తొలి ముఖ్యమంత్రిగా కూడా చంద్రబాబు నాయుడే అయ్యారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నారు. ఆ సమయంలో కూడా వర్షాలు సాధారణంకన్నా తక్కువగా కురిశాయి. ఇప్పుడు బాబు వస్తే కరువొస్తది అన్న నానుడి స్థిరపడింది. అయితే ఇప్పుడు చంద్రబాబు నాయుడు శిష్యుడి పాలన కూడా అలాగే ఉందనిపిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాబు శిష్యుడు రేవంత్ రెడ్డి అయ్యారు. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో కరువు ఛాయలు అలుముకుంటున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. ఆ పాలన మారగానే కరువు అలుముకుంటోంది. ఇప్పటికే యాసంగి పంటలు సాగునీరు అందక ఎండిపోయాయి. కొంతమంది రైతులు పంటలను పశువులకు వదిలేయగా, మరికొందరు నిప్పు పెట్టారు.

**తాగునీటి కోసం ఆందోళనలు**

పదేళ్ల తెలంగాణలో ఆందోళనలు కనిపించలేదు. నీళ్ల కోసం రోడ్లు ఎక్కిన సందర్భాలు చాలా తక్కువ. కానీ,కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ సమస్య కూడా మొదలైంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకం ఉన్నా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. మంచినీళ్లు మహాప్రభో అని ప్రజలు మొత్తుకుంటున్నారు. సమస్య తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా ఫలితం ఇవ్వడం లేదు.

**కరెంటు కోతలు**

ఇక చంద్రబాబు పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విపరీతమైన కరెంటు కోతలు ఉండేవి. ప్రపంచ బ్యాంకులకు అనుగుణంగా బాబు పాలన సాగించేవారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా చంద్రబాబు శిష్యుడు రేవంత్ పాలనతోనూ కరెంటు కోతలు మొదలయ్యాయి. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ఏం చేశారో తెలియదు కానీ కరెంటు సమస్య లేకుండా చేశారు. ఇప్పుడు మళ్లీ కరెంటు కోతలు మొదలయ్యాయి. ఎక్కడా కరెంటు కోతలు లేవని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరేలా ఉంది.

# గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలి..

**సంగారెడ్డి , జై భీమ్ న్యూస్ :**

నర్సాపూర్ నియోజకవర్గం దౌల్తాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోలో సీఎం రేవంత్ రెడ్డిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలని హరీశ్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కేవలం పదవుల కోసం, పార్టీల కోసం జరుగుతున్న ఎన్నికలు కాదు.. తెలంగాణ భవిష్యత్‌కు జరుగుతున్న ఎన్నికలు ఇవి అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. కానీ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. 2 లక్షల రుణమాఫీ చెయ్యలేదు. రైతుబంధు ఊసే లేదు. కల్యాణ లక్ష్మి లేదు, తులం బంగారం లేదు. రూ. 4 వేల పెన్షన్లు లేవు. పంటకు బోనస్ లేనే లేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరాల్సి వచ్చింది..? రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసినందుకు కాంగ్రెస్ పార్టీలో చేరావా..? అని నిలదీశారు. చెప్పుతో రైతులను కొడుతా అన్నందుకు మదన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిండా..? కష్టకాలంలో కేసీఆర్‌ను వదిలిపెట్టడం న్యాయమా..? ఇద్దరం దోస్తులం అని చెబుతున్నాడు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేసీఆర్‌ను వదిలి వెళ్ళిండు అని హరీశ్‌రావు మండిపడ్డారు.కేసీఆర్ ప్రజల తరుపున కాంగ్రెస్ హామీల గురించి నిలదీస్తే.. కేసీఆర్ నీ చెడ్డి ఊడగొడుతా అంటున్నాడు రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి హెూదాలో ఉండి అలా అంటారా..? పంట కొనుగోలు ఎందుకు చెయ్యడం లేదు. రైతుల జీవితాలతో ప్రభుత్వం ఎందుకు ఆడుకుంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారును గెలిపించాలని కోరుతున్నా.



గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలి. బాండ్ పేపర్ బౌన్స్ అయ్యింది. వారికి శిక్ష పడాల్సిందే. రేవంత్ రెడ్డి బీజేపీతో చేతులు కలిపాడు. రేవంత్ రెడ్డికి అహంకారం వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కోవిషీల్డ్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ అని తెలిసి మోదీ ఎందుకు వ్యాక్సిన్‌కి అంగీకరించింది?

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**
భారతదేశంలో కోవాక్సిన్ తయారు చేసినప్పటికీ దేశంలోని 80 శాతం మందికి కోవిషీల్డ్ ఇవ్వడానికి కారణం ఏమిటి? కేంద్ర ప్రభుత్వానికి కిక్‌బ్యాక్ చెల్లించనందున కోవాక్సిన్ కంపెనీ ఆ వ్యాక్సిన్‌ను ఎందుకు సిఫార్సు చేయలేదు? అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ దాసరి ప్రశ్నించారు.నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2022లో 32,457 మంది, 2021లో 28,413 మంది గుండెపోటుతో మరణించారని తెలిపారు. 2022లో కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత 30 ఏళ్లలోపు 3,329 మంది యువకులు మరణించారు.వ్యాక్సిన్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రపంచ సంస్థ వివరించింది. ఇది గ్రహించిన చాలా దేశాలు వ్యాక్సిన్‌ను నిషేధించాయి. కానీ ప్రధాని మోడీ తన పాపులారిటీని పెంచుకోవడానికి ? 35,000 కోట్లు ఖర్చు చేశారని, దేశంలోని 80 శాతం మందికి వ్యాక్సిన్ ఇచ్చారని అన్నారు. 20 శాతం మందికి మాత్రమే కోవాక్సిన్ ఇచ్చారని తెలిపారు.ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ ప్రోగ్రామ్ అతిపెద్ద స్కామ్ అని చెప్పడానికి ఇంతకంటే రుజువు కావాలా? కోవిషీల్డ్ వేసుకోవడంవల్ల రక్తం గడ్డకట్టడం జరుగుతుందని ఆస్ట్రాజెనెకా అంగీకరించింది. ఇంత తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్ ఉన్నప్పుడు టీకాలు వేయడానికి మీరు ఎలా అంగీకరించారు? ఈరోజు తన తప్పును అంగీకరించడానికి కూడా సిద్ధంగా లేరని, కొందరు డాక్టర్లకు డబ్బులు ఇవ్వడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని మోడీ చెబుతున్నారు. గుండెపోటుల సంఖ్య విపరీతంగా ఉంది. గుండెపోటుతో ప్రాణాపాయం నుంచి బయటపడి వ్యాక్సిన్ వేయించుకుని మరణించిన వారికి ప్రభుత్వం వచ్చి పరిహారం ఇవ్వాలని మోహన్ దాసరి డిమాండ్ చేశారు.ఎంతో ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉన్న కన్నడ సూపర్ స్టార్ నటుడు పునీత్ రాజ్‌కుమార్ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం కూడా ఒక కారణమేమోనని అనుమానం వ్యక్తం చేశారు.ఆప్ బెంగళూరు ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్ మృత్యుంజయ మాట్లాడుతూ, కోవిషీల్డ్‌ను తయారు చేసిన ఆస్ట్రాజెనెకా కంపెనీపై కేసు నమోదు చేసిన తర్వాత, తమ ఔషధం నుండి దుష్ప్రభావాలు ఉన్నాయని కంపెనీ చివరకు కోర్టులో అంగీకరించింది. ఐక్యరాజ్యసమితి




కూడా టీకా దుష్ప్రభావాల గురించి ప్రజలకు తెలియజేయాలని కోరినప్పటికీ, ఔషధం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని కేంద్ర ప్రభుత్వం మాత్రమే వాదించింది. లోక్ సభలోనే ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసిందన్నారు.ఏ వ్యాక్సిన్ అయినా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. కానీ భారతదేశంలో 80 శాతం మందికి కౌవిషీల్డ్ వ్యాక్సిన్ ఎందుకు ఇవ్వబడింది. భారతదేశపు కోవాక్సిన్‌ను ఎందుకు సిఫార్సు చేయలేదని, ఆస్ట్రాజెనికా కంపెనీ ?50 కోట్ల ఎన్నికల బాండ్లను ఎందుకు కొనుగోలు చేసిందని ఆయన అడిగారు.35 వేల కోట్లు ప్రజల సొమ్ము వెచ్చించి వ్యాక్సిన్ వేయించారు. ఈ కంపెనీకి వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం ఎందుకు సిఫారసు చేసిందనే దానిపై పూర్తి విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**జనగామ జిలా, జైభీమ్ న్యూస్ :**
జఫర్గడ్ మండల కేంద్రం లోని తమ్మడపల్లి (జీ) గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం నివాసంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నన్ను నమ్మి వచ్చే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ ఎంపిపి రడపాక సుదర్శన్,పిఎసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, వైస్ ఎంపిపి కొడారి కనకయ్య , ఇతర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



**రాయపర్తి, జై భీమ్ న్యూస్:**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవా లని వర్ధన్నపేట ఏసిపి అంబాటి నర్సయ్య అన్నారు. గురువా రం మండల కేంద్రంలోని కేంద్ర స్థాయిలో బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సామాన్యుడు వజ్రాయుధం వంటిదని, ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవచ్చునీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు ప్రవీణ్ కుమార్,రవి, వడ్డే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ ఇంచార్జీలు కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలి

- పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుంది
- కొత్త, పాత అనే బేషజాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేయాలి.
- ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి
- పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి
- మ్యానిఫెస్టో లోని 5న్యాయ 25 గ్యారంటీ లను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలి
- దళితులు, మైనారిటీ ఓట్లను మనకు అనుకూలంగా మలచుకోవాలి
- దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటుంది
- నాయకులు, కార్యకర్తలు ఒక్క ఎంపీ ఏ కాదు సమిటిగా పని చేసి రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే మన ప్రధాన లక్ష్యంగా పని చేయాలి.
- వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పుంచుకుంటుంది.



**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్:**
పర్వతగిరి మండల కేంద్రంలోని జేఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట పరిధిలోని బూత్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల, ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మరియు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి విచేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బూత్ ఇన్చార్జిలు, కన్వీనర్ల సమన్వయ కమిటీల కు నిర్దేశిస్తూ ప్రతి ఒక్కరూ ఆర్గనైజ్ చేసుకుంటూ సమర్ధంగా నాయకులు కష్టపడి పార్టీలో అమలు చేయబోతున్న 5 న్యాయాలు, 25 పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి మన అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇన్చార్జి ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 100 మందిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపి పసునూరి దయాకర్, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నిటి అనిల్ రావు, పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ స్థాయి నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా విధులు నిర్వహించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్**
లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ,సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహిస్తున్న సమయంలో మనం పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే 100% ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, బాత్ రూం , ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాకు పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టర్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారుల చే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ దగ్గరవుతున్న సమయంలో డబ్బు మద్యం వంటి ప్రలోభాలు చూపించు ఓటరులను లోభర్చుకునే ప్రమాదం ఉందని, డబ్బు మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగం పై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని అన్నారు. పోలింగ్ సమయాలలో కేంద్ర ఎన్నికల కమిషన్ మార్పులు చేసిందని ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఈ అంశం పై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ఎన్నికల ప్రచార ప్రక్రియ ఆగిపోతుందని , సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు , పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల 20 వేల 341 మంది ఓటర్లకు (67.76%) ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లావ్యాప్తంగా మొత్తం 277 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 197 పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే 2457 సిబ్బంది కోసం వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ లో నూతన గ్రంథాలయ భవనం(తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ) సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ,గీతానగర్ లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామని అన్నారు. 744 మంది హెూం ఓటింగ్ లో పాల్గొంటున్నారని, మే 3 నుంచి మే 5 వరకు హెూం ఓటింగ్ పూర్తి చేసేందుకు 19 బృందాలను ఏర్పాటు చేశామని, హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు మద్యం ప్రభావం రాకుండా అప్రమత్తంగా ఎన్నికలలో డబ్బు మద్యం ప్రభావం రాకుండా అప్రమత్తంగా తనిఖీలు నిర్వహిస్తూ నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్లు పి.గౌతమి, కీమ్యా నాయక్ , వేములవాడ

# ఉద్యోగాలు కాపాడుకోవడానికి గ్రామపంచాయతీ అధికారుల కొత్త నాటకం

- హద్దులు వేయకుండా మామూళ్ల కోసం అక్రమ నిర్మాణాలను అనుమతులు
- ఇండ్ల నిర్మాణ సమయంలో గుర్తుకురాని ముప్పై ఫీట్ల రోడ్డు నిబంధనలు
- రోడ్డు కబ్జా చేసిన కలెక్టర్ క్యాంప్ డ్రైవర్ పై చర్యలు శూన్యం
- 2012లో ఇల్లు కట్టి, 2018లో అనుమతులు తీసుకున్న ఘనుడు
- తప్పుడు రిపోర్ట్స్ ఇచ్చి సరిపెట్టిన ఉన్నతాధికారులు, కొట్టేసిన హైకోర్టు..
- కబ్జా చేసిన రోడ్డును రికవరీ చేయని కార్యదర్శి
- అధికారుల దనదాహానికి మేమెందుకు బలి కావాలంటున్న బాధితులు
- సమస్యను పట్టించుకోని డిపిఓ, జిల్లా కలెక్టర్









**నగునూర్, జై భీమ్ న్యూస్**

కరీంనగర్ జిల్లా మండలం నగునూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం" గ్రామ పంచాయతీ రోడ్డు కబ్జా చేసిన కలెక్టర్ డ్రైవర్ కథనం ప్రచురణతో అయోమయం లో పడిన గ్రామ పంచాయతీ కార్యదర్శి తప్పును కప్పిపుచ్చుకునేందుకే గతంలో జారీ చేసిన నోటీస్ తలదన్నే రీతిలో మరో కొత్త నోటీస్ కాపీలను పంపించి ఇబ్బంది లకు గురిస్తుంటే అధికారాలు తమ గోడు వినడం లేదంటూ బాధితులు వాపోతున్నారు.. నగునూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మొగులోజు లక్ష్మీ గతంలో ఇల్లు కట్టుకోవడానికి అనుమతుల కై దరఖాస్తులు చేయడంతో అప్పుడు ఇరవై ఫీట్ల రోడ్డు, దరఖాస్తు పారంలో ఉన్న విధివిధానాలను అనుసరిస్తూ రెండు సంవత్సరాల లో ఇల్లు కట్టాలని గ్రామపంచాయతీకి చెల్లించిన డి డి, సంబంధిత బిల్డింగ్ ప్లాన్ ఫైల్ పై సంతకం చేసినప్పుడు గుర్తుకురాని ముప్పై ఫీట్ల రోడ్డుపై విధి విధానాలు గ్రామపంచాయతీ రోడ్డు కబ్జాకు గురైందనే విషయంపై మేము అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందని బాధితులు అంటున్నారు. ఇల్లు నిర్మాణ సమయంలోనే ఇలాంటి నిబంధనలు పాటించాలంటే దానికి అనుగుణంగా చేసుకునే వాళ్ళమని తెలియజేశారు. ఉప్పుల మల్లయ్య అనే వ్యక్తి కబ్జా చెసిన గ్రామపంచాయతీ రోడ్డును రికవరీ చేయకుండా, అతను 2012లో భవన నిర్మాణం చేసి,2016 లో గ్రామపంచాయతీకి ఇంటి పన్నును చెల్లించిన, 2018లో పంచాయతీ కార్యదర్శి 20 ఫీట్ల రోడ్డు మీద ఎలాంటి అభ్యంతరం తెలుపకుండా అక్రమ భవన నిర్మాణానికి అనుమతిని మంజూరు చేయడంలో అంతర్యం అర్థం కావడం లేదన్నారు. ఈ రోడ్డు ప్రారంభం ముందున్న ఇండ్లను వదిలేసి కేవలం మా మూడు ఇండ్లకు 30 ఫీట్లు రహదారి ఉండాలని గడిచిన 10 సంవత్సరాలకు కార్యదర్శికి గుర్తుకు రావడం, అందరికి వర్తించని గ్రామపంచాయతి షరతులు కేవలం మాపైనే వేయడంతో రోడ్డు కబ్జా చేసిన వ్యక్తిని కాపాడేందుకు అధికారులు గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రయత్నాలు చేయడం, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఉద్యోగాలను కాపాడుకునేందుకు మాత్రమే అని వివరించారు..గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసులకు బాధితులు మొగులోజు లక్ష్మి సమాధానం ఇచిన్నట్లు తెలిపారు.. కార్యదర్శి దనదాహానికి మేము ఎందుకు బలి కావాలని, ఈ విషయంలో న్యాయం చేయాలని ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు సైతం కార్యదర్శి, అతని బంధువు ఉప్పుల మల్లయ్యకు వంతపాడినట్లుగా రిపోర్ట్స్ ఇచ్చి వెళ్ళారని, సమస్యను డి.పి.ఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగానే ఒక్కసారిగా వారి తప్పులను తుడుచుకునేందుకు కొత్తగా ముప్పై ఫీట్ల రోడ్డు ఉండాలంటూ నోటీసుల డ్రామాలు తెరపైకి తీసుకొచ్చారని, ఇలా భూ కబ్జాదారులకు సపోర్ట్ చేస్తూ, ప్రభుత్వాన్నీ మోసం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు జిల్లా కలెక్టర్ ని వేడుకుంటున్నారు..

# కడియం కావ్యకే మా మద్దతు





**ఉమ్మడి వరంగల్, జై భీమ్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం, రాష్ట్ర చైర్మన్ పేరిక కుల కార్పొరేషన్ సాధన సమితి కుల రాజకీయ ఐక్యత .వికలాంగులు, వితంతువులు , వృద్దులు ఒంటరి మహిళలు, ఫించన్ దారులు, పెరిక కులస్తులు మద్దతు కడియం కావ్య హస్తం గుర్తును బలపరుస్తూ కడియం కావ్యని అత్యధిక మెజారిటీతో గేలిపించాలని కోరినారు.బిఆర్ఎస్ బిజెపిలు వికలాంగ ద్రోహులువికలాంగుల, వితంతువుల, వృద్ధుల , ఒంటరి మహిళల, పెరిక కులస్తుల ఆత్మబంధువు కాంగ్రెస్ కే మన ఓటు ఈ రోజు వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్ది కడియం కావ్యని గెలిపించాలని ఖమ్మం జిల్లా కేంద్రంలో,వికలాంగులు,వితంతులు, వృద్దులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, చేనేత కార్మికులు ,పెరిక కులస్తులు సభ వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ విజయ సంకల్ప యాత్ర -2 పార్లమెంట్ కి వచ్చిన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేఖర్లతో మాట్లాడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగము ఆద్వర్యంలో వికలాంగుల మోటరైజ్డ్ వాహనాలతో భారీ ర్యాలీ తీశారుఈ ర్యాలీ నీ కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం కార్పొరేషన్ - వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర చైర్మన్ వీరయ్య ముత్తీనేని హాజరై ప్రసంగించారు. వీరయ్య మాట్లాడుతూ వికలాంగులు , వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు, ఫించన్ దారులు అందరికీ నేనెప్పుడూ కుటుంబ సభ్యుడు లాగా, తోబుట్టువు లాగా ఉంటాను.ఏ సమస్య వచ్చిన, ఏ అవసరమన్నా నేను అండగా ఉంటాను వికలాంగులకి , వితంతువు లకీ, వృద్దులకు, కళ్ళు గీత కార్మికుల కి మొదట పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వికలాంగులకు ప్రభుత్వ హెూం హాస్టల్ లు, విద్య లో, ఉద్యోగంలో రిజర్వేషన్ల ను ఇచ్చింది కాంగ్రెస్ అని,వికలాంగులకు , ఆసరాలేని వృద్దులకు, వితంతువులకి ఇండ్లలో రిజర్వేషన్ ఇచ్చింది వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ అని,కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ అని,వికలాంగులకు , వితంతువులకి, వృద్దులకు 35 కేజీల బియ్యం అంత్యోదయ కార్డు ఇచ్చింది కాంగ్రెస్ అని, ఉపాధి హామీ పథకాన్ని తెచ్చింది కాంగ్రెస్ అన్నీ ఇలా ఎన్నొ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యనీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.

**వికలాంగుల కోసం**

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిపేస్టో లో 6 అంశాలని వికలాంగుల కోసం డిక్లేర్ చేసింది అని ఇవి అన్ని కేంద్రములో అధికారంలోకి రాగానే అమలు చెస్తామన్నారు.

1) వికలాంగుల పై వివక్షను తొలగించడానికి ఆర్టికల్ 15, 16నీ సవరించి రాజ్యాంగ సవరణ ద్వారా అదనపు అంశాలు చేర్చి చర్యలు తీసుకుంటాం
2) ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ స్థానిక సంస్థల లో రిజర్వేషన్లు ఇచ్చిన మాదిరి దేశవ్యాప్తంగా వికలాంగుల కి రిజర్వేషన్లు ఇస్తాం
3) బ్రెయిలీ స్క్రిప్ట్, సైన్ లాంగ్వేజ్ లను అధికారిక బాషాలు గా గుర్తిస్తాం
4) వికలాంగుల హక్కుల చట్టం 2016 నీ సంపూర్ణంగా అమలు చేస్తాం .
5) ప్రైవేటు,ప్రభుత్వం భాగస్వామ్యంతో వికలాంగుల జీవన భద్రత. సంరక్షణ కి అనేక పథకాలు అమలు చేస్తాము
6) అంగ వైకల్యం ఉన్న విద్యార్థులకి మెరుగైన విద్యను,ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకి ప్రత్యేక విద్యను మెరుగు గా అందించడం కోసం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లు సైతం ప్రారంభించి విద్యను మెరుగు పరుస్తాం.

బిజెపి మేనిఫెస్టోను వికలాంగులు ఎందుకు కాల్చి బూడిద చేయకూడదో బీజేపీ చెప్పాలి?మేనిఫెస్టోలో వికలాంగుల సంక్షేమం పై మోడీ బీజేపీ భస్మాసుర హస్తం మోపారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వికలాంగుల సంక్షేమం కి,రాజకీయ ఎదుగుదలకి,హక్కుల సంరక్షణకు దివ్యమైన ఔషధం .కేసీఆర్ ఏనాడు ముఖ్య మంత్రి హెూదాలో ప్రపంచ వికలాంగుల దినోత్సవము హాజరు కాకుండా, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగ వికలాంగ మిత్రులు బొమ్మకంటి మహేందర్, హన్మకొండ హాస్టల్‌లో రాగుల రామ్మోహన్ ఆత్మ హత్య చేసుకున్నారని, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ నీ ఎత్తివేసి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లో విలీనం చేసిన నీచపు చరిత్ర కేసీఆర్ దే అని అన్నారు. కేసీఆర్ , బీజేపీలు వికలాంగ ద్రోహులు అని అన్నారు.పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయమని అందుకే పెరికల కి మద్దతు కాంగ్రెస్ కే అని అన్నారు కానీ బీజేపీ మాత్రం వికలాంగులకి మొండి చేయి చూపింది.కేవలం ఇండ్లలో ప్రాధాన్యత ఇస్తాం, పరికరాలు కల్పిస్తాం అనే అంశాలు తప్ప మిగతావి ఏవి లేవు ఇంకా వికలాంగుల నీ బిచ్చగాళ్ల లెక్క బిజెపి చూడటం హేయమైన చర్య అని బిజెపి కి తెల్వదు వికలాంగుల ఇండ్లలో గతంలో కాంగ్రెస్ 5శాతం కేటాయించాలిని జీవోలిచ్చి అమలు చేసిందని పరికరాల ఉత్పత్తి కోసం శిక్షణా ఉత్పత్తి కేంద్రాలు ఏర్పరించింది కాంగ్రెస్ అని అవి ఎత్తేసిన నీచపు చరిత్ర బీఆర్ఎస్ ది అయితే దేశవ్యాప్తంగా ఏర్పాటు కీ చర్యలు తీసుకోక పోను, ఎత్తివేతను అడ్డుకొని అడ్డగోలు ప్రభుత్వం బీజీపీదని దుయ్యబట్టారు.

గత 10ఏండ్లలో వికలాంగులకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేసిన కొన్ని అన్యాయలులిలో కోన్ని

1)2016 ఆర్పిడి చట్టానికి కమిషనర్ ను నియమించలేదు.

2)నేషనల్ ట్రస్ట్ కు చైర్మన్ నియమించలేదు.

3)9 నేషనల్ ఇన్స్టిట్యూట్ ను 4సంస్థలుగా విలీనం చేయాలనీ నిర్ణయం చేసింది.

4)నేషనల్ ఇన్స్టిట్యూట్స్ లలో కొత్త నియమాలు చేయడం లేదు.

5)2016 ఆర్పిడబ్ల్యుడి చట్టంలోని సెక్షన్ 89,92,93 లను రద్దు చేయాలనీ నిర్ణయం చేసింది. పోరాటాల వలన వెనక్కి తగ్గింది.

6)కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు చేయాలనీ నిర్ణయం చేస్తే కోర్ట్ తీర్పు తో వెనక్కి తగ్గింది.

7)ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదు.

8)కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదు.

9)రైల్వే లో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది.

10)దేశ వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో మానసిక వికలాంగులకు హెూమ్స్ నిర్మించాలని 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టంలో ఉంది కానీ అమలు చేయలేదు. హైదరాబాద్ నగరం లో ఉన్న ఆరంఘర్ లోని మానసిక వికలాంగుల కేంద్రం ఎత్తివేతకు ప్రయత్నం.

11)2016 ఆర్పిడబ్లుడి 2017 మానసిక వికలాంగుల చట్టం, నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసి వంటి చట్టాలు అమలు పట్ల పర్యవేక్షణ లేదు .ఇలా వందల అన్యాయాలు చేసిన బీజేపీ నీ, బిఆర్ఎస్ నీ చిత్తు చిత్తుగా ఓడించడం కోసం %ర% కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం వికలాంగులు వితంతువులు వృద్దులు, పెరిక కులస్తులు తరుపున విజయ సంకల్ప యాత్ర -2 చెసి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్ర చారం చేస్తున్నాం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అద్యక్షుడు బొట్ల సురేష్, వికలాంగుల విభాగం సీనియర్ నాయకులు ,సమన్వయ కర్త అజీమ్ పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోషియేట్ అద్యక్షుడు కోట మల్లికార్జున్ రావ్, జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగము నాయకులతోపాటు 54 వికలాంగుల మోటరైజ్డ్ వాహనాలతో విజయ సంకల్ప యాత్ర కి స్వాగతం పలికి 46 డిగ్రీల ఎండను సైతం లెక్కచేయకుండా ర్యాలీతీసి కడియం కావ్య హస్తంగుర్తుకి ఓటు వేయాలన్నారు

# స్వీప్ అవగాహన ర్యాలీ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా ఎలక్షన్ అధికారి, కలెక్టర్ ఆదేశముల మేరకు గురువారం లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్లు, సిబ్బందితో కలసి అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి మదన్మోహన్ రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యాకూబ్ పాషా ఆద్వర్యంలో స్వీప్ అవగాహన ర్యాలీని ప్రారంభించి సమ్మయ్య నగర్ మీదుగా 100 ఫీట్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికలలో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం 100 ఫీట్ రోడ్ జంక్షన్ లో మానవ హరామ్ నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, సిహెచ్ ఓ టి మాధవ రెడ్డి, హెల్త్ సూపర్ వైసర్ బాబు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రవీందర్, ఏఎన్ఎంలు, ఆశా లు, సిబ్బంది

# మన ఇంటి పార్టీ బీఆర్ఎస్



**తొర్రూర్, జై భీమ్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల పరిధిలోని మడూర్, వెలికట్ట, భూక్యా తండా, పెద్దమంగ్యాతండా, టీక్యతండా, చింతలపల్లి కొమ్మనపల్లి తండా, హచ్చుతండా, గుర్తురు, కంఠాయపాలెం ఫతేపురం, పొలెపల్లి,మాటేడు, చెర్లపాలెం, గోపాలగిరి, చీకటాయపాలెం, హరిపిరాల, కర్కాల, వెంకటాపురం, అమర్ సింగ్ తండా, దుబ్బ తండా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు మనోభావాలు కాపాడడం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసాగాలని.. లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4నెలల లోపే బిఆర్ఎస్ లేని లోటు కనిపించేలా పరిపాలన సాగుతుందన్నారు తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని 10 సంవత్సరాలు కాలంలో అద్భుత పరిపాలన అందించి.. దేశానికి ఆదర్శంగా నిల్చమని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 8 నుండి 10 సీట్లు వస్తున్నాయి అని సర్వేలు చెబుతున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుండి ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఒక ఉద్యమకారునికి ఇద్దరు మోసగాళ్లకు మధ్యల జరిగే ఈ ఎన్నికలు, తెలంగాణ కోసం గొంతెత్తి, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే. అందుకే పార్లమెంటులో మన బీఆర్ఎస్ దళం ఉండాలని మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు గారు అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలి, కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా తన రాజకీయ సమాధితప్పదు..బిజెపిలో చేరిన ఆరూరి రమేష్ వర్ధన్నపేట ప్రజలను మోసం చేసిండు అని అన్నారు.మోసం చేసిన వాళ్లని ఓటుతో సమాధానం చెప్పాలి అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాగానే రైతులు, నేతన్న ఆత్మహత్యలు, కరెంట్ పోవుడు, మోటార్లు కాలుడు మళ్లీ స్టార్ట్ అయినయ్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రఘునాథపల్లి, జై భీమ్ న్యూస్:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు పండి శంకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న జూలై నుంచి ప్రారంభం కానున్న నూతన లయన్ సంవత్సరానికి ఈకార్యవర్గం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని 320ఎఫ్ జిల్లా గవర్నర్ కె.వెంకట్ రెడ్డి సూచనమేరకు ఈఎన్నిక జరిగినట్లు శంకర్ రెడ్డి తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ కందుల అనిల్ కుమార్, కార్యదర్శిగా కరిమికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారిగా కోళ్ళ రాజు గౌడ్ మొదటి ఉపాధ్యక్షులుగా తాటి రవి కుమార్, రెండో ఉపాధ్యక్షులుగా మినుముల శ్రీనివాస్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న సంవత్సరం 320 ఎఫ్ జిల్లా పరిధిలో రఘునాథపల్లి క్లబ్ నుండి జిల్లా స్థాయిలో రీజియన్ చైర్మన్ గా మర్కాల యాదిరెడ్డి, జోన్ చైర్మన్ గా కూరెళ్ళ ఉపేందర్ గుప్తకీ ఏక కాలంలో ప్రాతినిధ్యం లభించటం గర్వకారణం అని క్లబ్ పూర్వ జోన్ చైర్మన్ లయన్ గంద్ర శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు శామిషెట్టి శంకరయ్య, సభ్యులు లక్ష్మణ్, రవికుమార్, రహీం, కడారి శ్రీనివాస్, మునిరాజ్, కరుణాకర్ ట్రెసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పాలస్తీనా పిటిషన్‌ను పున:పరిశీలించాలి

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కోసం పాలస్తీనా చేసిన దరఖాస్తు పున:పరిశీలించబడుతుందని ఆశిస్తున్నట్టు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పష్టం చేశారు. పాలస్తీనా ప్రయత్నానికి పూర్తి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడించారు. యూఎన్ఓ జనరల్ అసెంబ్లీ సమావేశంలో రుచిరా ప్రసంగించారు. 'వివాదం పరిష్కారమైనప్పుడే పాలస్తీనా ప్రజలు సురక్షితమైన సరిహద్దుల్లో స్వతంత్ర దేశంలో స్వేచ్ఛగా జీవించగలుగుతారు. ఇజ్రాయెల్ భద్రతా అవసరాలకు అనుగుణంగా శాశ్వత పరిష్కారం కోసం ఇరు వర్గాల మధ్య శాంతి చర్చలు జరగాలి. వీటిని పునఃప్రారంభించేందుకు అనుకూలమైన పరిస్థితులను పెంపొందించుకోవాలి' అని వ్యాఖ్యానించారు. యూఎన్ఓలో సభ్యత్వం పొందాలనే పాలస్తీనా ప్రయత్నానికి ఆమోదం లభిస్తుందని తెలిపారు. గాజాలో పెద్ద ఎత్తున పౌర, ప్రాణనష్టం, మానవతా సంక్షోభం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. 'గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో జరిగిన ఉగ్రదాడులు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఉగ్రవాదం, బందీలుగా చేసుకోవడం వంటి చర్యలకు ఎటువంటి మద్దతు ఉండదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ఎప్పటి నుంచో పోరాడుతోంది. బందీలను తక్షణమే షరతులు లేకుండా విడుదల చేయాలి' అని తెలిపారు.



గాజాకు మానవతా సాయాన్ని పెంచాలని కోరారు. కాగా, గత నెలలో పాలస్తీనాకు ఐక్యరాజ్యసమితిలో పూర్తి సభ్యత్వం ఇవ్వాలనే ప్రతిపాదనను భద్రతా మండలిలో తీర్మానించగా అమెరికా వీటో పవర్ ద్వారా అడ్డుకుంది. ఈ తీర్మానానికి అనుకూలంగా 12 ఓట్లు వచ్చాయి. స్విట్జర్లాండ్, బ్రిటన్‌లు గైర్హాజరయ్యాయి. అమెరికా వీటో చేయడంతో తీర్మానం వీగి పోయింది. ఈ నేపథ్యంలోనే పాలస్తీనా పిటిషన్‌ను పున:పరిశీలించాలని భారత్ కోరుతోంది.

## చైనాలో భారీ వర్షాల బీభత్సం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
గత కొద్ది రోజులుగా చైనాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఆ దేశం తీవ్ర అవస్థలుపడుతోంది. వర్షాల ధాటికి బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ లోని మిజౌ, డాబు కౌంటీల మధ్య ఉన్న హైవేలోని రోడ్డు కుంగిపోయింది. కొండిపాంతంలో ఉన్న ఆ రోడ్డు కింది భాగంలోని మట్టి మొత్తం వరదలో కొట్టుకుపోవడంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఆకస్మాత్తుగా ఇలా జరగడంతో వేగంగా వచ్చిన వాహనాలన్నీ ఆ గోతిలో పడిపోయాయి. ఈ ఘోర ప్రమాదంలో 36 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు మెయిజౌ నగర ప్రభుత్వం తెలిపింది. హైవేపై ఉన్న 20 వెహికల్స్ పడిపోవడంతో ఈ ప్రమాదంలో దాదాపు 36 మందికి పైగా మరణించగా.. మరో 30 మంది గాయపడ్డారని ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం గాయపడినవారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక, 500 మంది రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. మరోవైపు %ా% గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రాంతాలలో గత రెండు వారాలుగా రికార్డు స్థాయిలో వడగళ్ల వర్షం కురుస్తుండటంతో పెద్ద ఎత్తున వరదలు సంభవించాయి. గత వారాంతంలో ప్రావిన్షియల్ రాజధాని గ్వాంగ్‌జౌలో సుడిగాలి దెబ్బకు ఐదుగురు మరణించారు. మెయిజౌలోని కొన్ని గ్రామాలు ఏప్రిల్ ప్రారంభంలో ముంపునకు గురయ్యాయి.

## రఫా పై దాడిని ఆపండి..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
రఫా నగరంపై దాడులు చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవల ప్రతిజ్ఞ చేసిన నేపథ్యంలో ఈ దాడులను ఎలాగైనా ఆపాలని అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ కోరారు. బుధవారం ఆంటోని, ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రఫా పై దాడిని ఆపేయాలని, ఇజ్రాయిల్-హమాస్ మధ్య సంధి చర్చలను ముందుకు తీసుకెళ్లాలని అమెరికా వైఖరిని చర్చలలో పునరుద్ఘాటించారు. అమెరికా ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ, దక్షిణ గాజా నగరంలో ఆశ్రయం పొందుతున్న పౌరులకు సంబంధించిన భద్రతపై బ్లింకెన్ ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత మధ్యప్రాచ్యానికి బ్లింకెన్ ఏడవ సారి పర్యటించారు. బుధవారం ప్రధాని నెతన్యాహును జెరూసలేం కార్యాలయంలో కలిశారు. వీరిద్దరి మధ్య దాదాపు రెండున్నర గంటలపాటు చర్చలు జరిగాయి. సంధి ఒప్పందం కుదిరినా కూడా రఫాలోకి వెళ్లి దాడులు చేస్తామని మంగళవారం నెతన్యాహు ప్రతిజ్ఞ చేయడంతో ఇప్పుడు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆయనను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇజ్రాయిల్-హమాస్ మధ్య గత కొంత కాలంగా జరుగుతున్న యుద్ధాన్ని ఎలాగైనా ముగించాలని అమెరికాతో పాటు, ప్రపంచ దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా ఈ యుద్ధం కారణంగా పౌరులకు చాలా నష్టం కలుగుతుందని, ఇప్పటికే మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతినగా, అక్కడి సామాన్య ప్రజల జీవితం అస్తవ్యస్తం అయిందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఇజ్రాయెల్ అధికారిక గణాంకాల ప్రకారం, ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి కారణంగా 1,170 మంది మరణించారు. అదే ఇజ్రాయెల్ ప్రతీకార దాడి కారణంగా గాజాలో దాదాపు 34,568 మంది మరణించారని, వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలు ఉన్నట్లు ఒక నివేదిక పేర్కొంది

## కస్టడీలో నిందితుడు ఆత్మహత్య

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన కేసులో ఒక నిందితుడు బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముంబయి పోలీస్ క్రైం బ్రాంచి కస్టడీలో ఉన్న నిందితుడు అనుజ్ తపన్ (23) బుధవారం ఉదయం బాత్‌రూమ్‌లో బెడ్‌షీట్‌తో ఆత్మ హత్యాయత్నానికి పాల్పడగా, వెంటనే జిటి ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ మరణించాడని అధికారులు తెలిపారు. అనుజ్ తపన్ ఆత్మహత్య చేసుకున్నాడని డిప్యూటీ పోలీస్ కమిషనర్ దత్తా నలవాడే తెలిపారు. సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పులు జరిపిన కేసులో ఏప్రిల్ 25న పంజాబ్‌లో సోను సుభాష్ చందర్ (37)తోపాటు అనుజ్ తపన్‌ను అరెస్టు చేసి, ముంబయి తీసుకొచ్చి, పోలీస్ కమిష నరేట్ ప్రాంగణంలోని క్రైమ్ బ్రాంచ్ లాకప్‌లో కస్టడీ లో ఉంచారు. సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద ఐదు రౌండ్లు కాల్పులు జరిపిన నిందితులకు తపన్ ఆయుధాలను సరఫరా చేశాడని పోలీసులు ఆరోపిస్తున్నారు.

## నిరుద్యోగంతో బాధపడుతున్నారు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
మోడీ సర్కార్ ప్రజా సమస్యల్ని విస్మరించి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోందని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ విమర్శించారు. అసోంలోని దుబ్రిలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ.. 'కాషాయ పాలకులు ప్రజల ఇబ్బందులు పట్టించుకోరు. ఈరోజు దేశంలో నిరుద్యోగం అత్యధికంగా ఉంది. యువత ఉద్యోగాలు లేక తీవ్రంగా సతమతమవుతోంది' అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో 70 కోట్ల మంది నిరుద్యోగంతో బాధపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేని మోడీ సర్కార్ సమాజంలో విభజన చిచ్చు రేపుతోంది.

## రసాయన ఆయుధాల నిషేధాన్ని రష్యా ఉల్లంఘించింది



**జై భీమ్ న్యూస్ డెస్క్:**
రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా అంతర్జాతీయ రసాయన ఆయుధాల నిషేధాన్ని ఉల్లంఘించిందని అమెరికా ఆరోపించింది. ఉక్రెయిన్ దళాలకు వ్యతిరేకంగా విషవాయువు క్లోరోప్రిక్రిన్‌ను కీవ్‌లో ఉపయోగించడం సరికాదని తెలిపింది. ఇది ఖచ్చితంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'విషపూరితమైన రసాయనాల ఉపయోగం మంచిది కాదు. ఉక్రెనియన్ దళాలను తరిమికొట్టడానికి, యుద్ధంలో వ్యూహాత్మక విజయం సాధించాలనే ఆలోచనతోనే వీటిని ఉపయోగించి ఉండొచ్చు' అని పేర్కొంది. రష్యా దళాలు ఉక్రెయిన్ పై దాడికి వాయువులతో లోడ్ చేయబడిన గ్రనేడ్లను ఉపయోగించినట్టు ఉక్రెయిన్ మిలిటరీ తెలిపింది. ఈ విషపూరిత పదార్థాల వల్ల సుమారు 500 మంది ఉక్రేనియన్ సైనికులు అస్వస్థతకు గురయ్యారని, ఓ సైనికుడు ఊపిరాడక మరణించాడని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే అమెరికా స్పందించి పై వ్యాఖ్యలు చేసింది. ఉక్రేనియన్ దళాలకు వ్యతిరేకంగా రష్యా క్లోరోపిక్రిన్ ఉపయోగించడం వల్ల కెమికల్ వెపన్స్ కన్వెన్షన్-1993ని ఉల్లంఘించిందని ఆరోపించింది. అయితే యూఎస్ ఆరోపణలపై రష్యా స్పందించలేదు. కాగా, క్లోరోపిక్రిన్ అనేది ఒక విషవాయువు. దీనిని మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మన్ దళాలు ఉపయోగించాయి. దీనిని పీల్చిన వారు తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. దీంతో 1993లో హేగ్ ఆధారిత సంస్థ ది ఆర్గనైజేషన్ ఫర్ ద ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్ (ఓపీసీడబ్ల్యూ) ద్వారా దీనిని నిషేధించారు. అనంతరం 193దేశాలు క్లోరోపిక్రిన్ నిల్వలను నాశనం చేశాయి. అయితే గతంలోనూ రష్యా, ఉక్రెయిన్‌లు ఓపీసీడబ్ల్యూ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి.

# ఇజ్రాయెల్‌కు భారీ షాక్

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
ఇజ్రాయెల్‌కు భారీ షాక్ తగిలింది. ఆ దేశంతో దౌత్య సంబంధాలను తెంచుకోనున్నట్టు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వెల్లడించారు. గాజాలో జరుగుతున్న మారణహోమాన్ని ఆయన జాతి హత్యగా అభివర్ణించారు. బొగాటోలో జరిగిన మేడే ర్యాలీలో ఆయన ప్రసంగించారు. త్వరలోనే ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను విచ్ఛిన్నం చేస్తాం అని ప్రకటించారు. దాదాపు 34,500 మంది పాలస్తీనియన్లను చంపిన విధ్వంసకర సైనిక దాడిని వెంటనే ఆపాలని పిలుపునిచ్చారు. గాజాలో జరుగుతున్న దారుణ పరిస్థితులను చూస్తే ఏ దేశమూ ఉరుకోబోదని తెలిపారు. పాలస్తీనా చచ్చిపోతే మానవత్వం చచ్చిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రో ఇప్పటికే ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును తీవ్రంగా విమర్శించారు. మరోవైపు పెట్రో ప్రకటనపై ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ స్పందించారు. పెట్రో ద్వేషంగా ఉన్నారని ఆరోపించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు హమాస్‌కు బహుమతి అందజేసినట్టుగా ఉన్నాయని అభివర్ణించారు. కొలంబియా హంతకులకు, రేపిస్టులకు మద్దతు ఇచ్చిందని ఎక్స్‌లో పోస్టు చేశారు. 'పిల్లలకు కాల్చి చంపి, మహిళలపై దారుణాలకు ఒడిగట్టి, అమాయక పౌరులను కిడ్నాప్ చేసిన అత్యంత కఠినమైన రాక్షసుల పక్షా నిలబడాలని



పెట్రో నిర్ణయం తీసుకున్నారు. దీనిని చరిత్ర గుర్తుంచుకుంటుంది' అని పేర్కొన్నారు. ఇది ఎప్పటికీ సరైన పద్ధతి కాదని సూచించారు. గతంలోనూ ఇజ్రాయెల్ పొరుగున ఉన్న బొలీవియా గతేడాది అక్టోబర్‌లో గాజాపై దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకున్నట్లు ప్రకటించింది. కొలంబియా, చిలీ సంప్రదింపుల కోసం తమ రాయబారులను వెనక్కి పిలిపించుకున్నాయి. హోండురాస్ కూడా ఇజ్రాయెల్‌తో తమ సంబంధాలను తెంచుకుంది. మరోవైపు మెక్సికో, బ్రెజిల్ వంటి ఇతర లాటిన్ అమెరికా దేశాలు కాల్పుల విరమణకు పిలుపునిచ్చాయి. కాగా, రఫా నగరంపై ఇజ్రాయెల్ దాడి చేయబోతుందని ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో కొలంబియా ప్రకటన రావడం గమనార్హం.

## ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్ :**
ఢిల్లీలో బాంబుల బెదిరింపులు కలకలం రేపాయి. ఢిల్లీ వ్యాప్తంగా ఇ-మెయిల్స్ ద్వారా సుమారు 60కి పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారమిచ్చాయి. పోలీసులు పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని పోలీసులు తెలిపారు. ముందుగా చాణక్యపురిలోని సంస్కృతి స్కూల్, మయూర్ విహార్‌లోని మదర్ మేరీ స్కూల్, ద్వారకాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి బెదిరింపులు వచ్చాయని, అనంతరం ఢిల్లీతో పాటు నొయిడాలోని సుమారు 60కి పైగా పాఠశాలలకు ఈ మెయిల్స్ వచ్చాయని అధికారులు చెప్పారు. ఈ పాఠశాలల్లో ఒకటైన మదర్ మేరీ స్కూల్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇ-మెయిల్ రావడంతో పరీక్షను నిలిపివేశారు. తమ పిల్లలను తీసుకువెళ్లాల్సిందిగా తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. "బాంబు బెదిరింపులు వచ్చిన పాఠశాలల్లో తగిన చర్యలు తీసుకున్నాం. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. తల్లిదండ్రులు భయపడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం " అని ఢిల్లీ పోలీస్ ప్రతినిధి తెలిపారు. భయాందోళనలు సృష్టించేందుకు ఒకే ఈ-మెయిల్‌ను పలు పాఠశాలలకు పంపారని, ఇ-మెయిల్ ఐపి అడ్రస్‌ను గుర్తించేందుకు సైబర్ పోలీసులు యత్నిస్తున్నారని తెలిపారు.

## మారణ హోమం ఆపండి



**జై భీమ్ న్యూస్ డెస్క్:**
గాజాలోపాలస్తీనీయులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోత, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, భారత్ వంటి దేశాల్లో ప్రజాస్వామ్యానికి మితవాద శక్తుల నుంచి ముప్పు ఎదురవుతున్న స్థితిలో వీటికి వ్యతిరేకంగా పోరాడాలని కార్మికవర్గం మేడే రోజున ప్రతిజ్ఞ చేసింది. లండన్ నుంచి సియోల్ దాకా పలు నగరాల్లో కార్మిక సంఘాలు, వామపక్షాలు పెద్దయెత్తున ర్యాలీలు నిర్వహించాయి. కడపటి వార్తలందేసరికి బ్రిటన్, స్పెయిన్, గ్రీస్, బెలారస్, టర్కీ, దక్షిణ కొరియా, జపాన్, ఫిలిప్పీన్స్, ఇండొనేషియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లో భారీ ర్యాలీలు జరిగాయి. సోషలిస్టు దేశాల్లో మేడే వేడుకలకు సంబంధించిన సమాచారం ఇంకా అందాల్సి ఉంది. ఒక వైపు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి, మరో వైపు వేతనాలు పడిపోతున్నాయి ఈ పరిస్థితుల్లో ధరల పెరుగుదలపై కూడా కార్మికవర్గం కన్నెర్ర చేసింది. కార్పొరేట్లకు అధిక లాభాలు కల్పించడం కోసం కార్మికుల హక్కులపై ప్రభుత్వాలు దాడి చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో వేలాది మంది నిరసనకారులు పతాకాలను చేబూని పాటలు పాడుతూ, కార్మిక అనుకూల నినాదాలిస్తూ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. దేశాధ్యక్షుడు యూన్ సక్ యియోల్ నేతృత్వంలోని కన్సర్వేటివ్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించారు. 'గత రెండు సంవత్సరాలుగా యూన్ సక్ యియోల్ నేతృత్వంలోని ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన స్థితిగతులు దారుణంగా పడిపోయాయని కొరియా కార్మిక సంఘాల సమాఖ్య నేత యాంగ్ కయింగ్-సూ పేర్కొన్నారు. సియోల్‌తో బాటు. దక్షిణ కొరియాలోని అనేక ఇతర నగరాల్లోనూ భారీ ర్యాలీలు జరిగాయి.

## 17 వరకు పోలీసుల మకాం!


**జై భీమ్ న్యూస్ డెస్క్:**
గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళనలు సాగిస్తున్న నేపథ్యంలో కొలంబియా యూనివర్సిటీలో మంగళవారం రాత్రి నాటకీయ దృశ్యాలు చోటు చేసుకున్నాయి. కేంపస్ భవనంలోని హామిల్టన్ హాల్‌ను విద్యార్థులు ఆక్రమించుకోవడంతో ఆ భవనం కిటికీ నుండి లోపలకు ప్రవేశించడానికి న్యూయార్క్ పోలీసులు ప్రయత్నించారు. ఇందుకోసం వారు మిలటరీ గ్రేడ్ వాహనంలో వచ్చి, ర్యాంప్‌ను ఉపయోగించారు. రాత్రి 9. 30గంటల సమయంలో డజన్ల సంఖ్యలో న్యూయార్క్ పోలీసులు వర్సిటీలోకి ప్రవేశించారు. గాజా సంఘీభావ శిబిరం, హామిల్టన్ హాల్‌తో సహా కేంపస్‌లోని కీలకమైన ప్రాంతాలను చుట్టుముట్టారు. అదనపు బలగాలు ప్రధాన గేటు గుండా కేంపస్‌లోకి ప్రవేశించాయి. పొగ బాంబులు వేసి ఆందోళనకారులను చెల్లాచెదురు చేశారు. ఈలోగా అధికారులు హామిల్టన్ హాల్లోకి ప్రవేశించారు. ఆ ప్రాంతం నుండి విద్యార్థులందరినీ పంపించేవరకూ మొత్తంగా కేంపస్‌ను లాక్‌డౌన్ చేశారు. హామిల్టన్ హాల్లోకి మీడియాను, విద్యార్థి జర్నలిస్టులను వెళ్లనివ్వకుండా అధికారులు అడ్డుకున్నారు. మంగళవారం రాత్రి దాదాపు 48మందిని అదుపులోకి తీసుకున్నారు. మూడు శిబిరాలను ధ్వంసం చేశారు. న్యూయార్క్ సిటీ పోలీసు విభాగానికి చెందిన రెండు బస్సుల నిండా విద్యార్థులను కేంపస్ నుండి తరలించడం కనిపించింది. హామిల్టన్ హాల్‌ను విద్యార్థులు చుట్టుముట్టడంతో గత రెండు వారాల్లో రెండుసార్లు పోలీసులను పిలిపించినట్లు కొలంబియా వర్సిటీ అధికారులు తెలిపారు. మళ్లీ విద్యార్థులు పాలస్తీనాకు సంఘీభావం తెలియజేస్తూ శిబిరాలు వేయకుండా, ఆందోళనలు చేయకుండా వుండేలా చూసేందుకు 17వరకు కేంపస్‌లోనే వుండాల్సిందిగా పోలీసులను కోరినట్లు వర్సిటీ అధ్యక్షుడు తెలిపారు. సోడా యంత్రాలు, కుర్చీలు, ఫర్నీచర్‌లతో హాళ్లలోకి ఎవరినీ రానివ్వకుండా విద్యార్థులు అడ్డుకున్నారని పోలీసులు తెలిపారు.

## అభినయం ఉన్నా అదృష్టం లేని అను..!



**జై భీమ్ న్యూస్, సినిమా :**
చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో కొన్ని లు చేసిన తర్వాత కనిపించకుండా పోయారు. అందం అభినయం ఉన్నా కూడా అవకాశాలు లేక కనిపించకుండా పోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లో చేరిపోయారు అను ఇమ్మాన్యుయేల్. చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో కొన్ని లు చేసిన తర్వాత కనిపించకుండా పోయారు. అందం అభినయం ఉన్నా కూడా అవకాశాలు లేక కనిపించకుండా పోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లో చేరిపోయారు అను ఇమ్మాన్యుయేల్. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన మజ్ను తో పరిచయం అయ్యింది అను. తొలి తోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే తన నటనతో .. అందంతో ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా లు చేస్తూ వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అజ్ఞాత వాసి లోనూ నటించింది. కానీ ఆ ఫ్లాప్ అవ్వడంతో ఈ చిన్నదానికి అంతగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత కొన్ని ల్లో మెరిసింది. తెలుగులో సైరైన హిట్స్ పడకపోవడంతో తమిళ్ ఇండస్ట్రీకి చెక్కేసింది. అక్కడ శివకార్తికేయన్ తో చేసింది ఆ కూడా అంతగా ఆకట్టుకోలేకాదు. చివరిగా కార్తీ హీరోగా నటించిన జపాన్ లో కనిపించింది. జపాన్ కూడా ఈ అమ్మడిని నిరాశపరిచింది. దాంతో అనూకు అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు అస్సలు లేకుండా పోయాయి. దాంతో సోషల్ మీడియాతో అందరి దృష్టిని ఆకర్షించే పనిలో పడింది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది అను.

## రజనీ బయోపిక్ రానుందా?



**జై భీమ్ న్యూస్, సినిమా :**
సినిమాల్లో తమ అభిమాన హీరోలు చేసే యాక్షన్ హంగామాను చూస్తూ మురిసిపోతుంటారు ప్రేక్షకులు. మరి అలాంటి ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న హీరో జీవితమే తెరపై వస్తే సినీప్రియులకి పండగే కదా. బాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలతో దర్శకనిర్మాతగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సాజిద్ నడియాడ్‌వాలా. ఇప్పుడాయన తమిళ అగ్రకథానాయకుడు రజనీకాంత్ బయోపిక్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. "సాజిద్ కేవలం రజనీకాంత్ నటనకు మాత్రమే కాదు. ఆయన వ్యక్తిత్వానికి కూడా వీరాభిమాని అనే విషయం కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆయన జీవితాన్ని తెరపై చూపించాలని నిర్ణయించుకున్నారు సాజిద్. బస్ కండక్టర్ నుంచి సూపర్ స్టార్ వరకు ఎదగడానికి రజనీకాంత్ ఎదుర్కొన్న సవాళ్లను ఒక సినిమాగా తీర్చిదిద్దాలనుకుంటున్నారు. కొన్ని రోజులుగా ఈ ప్రాజెక్టు కోసం ఆయన కుటుంబంతో చర్చలు జరుపుతున్నారు" అని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా ప్రారంభమైనట్లు సమాచారం.

# ఎన్నికల ప్రచారాల్లో వెంకటేశ్ పెద్ద కూతురు..

**జై భీమ్ న్యూస్, సినిమా :**
ఇటీవలే చిరుత హీరోయిన్ నేహాశర్మ తన తండ్రి కోసం కాంగ్రెస్ తరుపున ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు టాలీవుడ్ హీరో వెంకటేశ్ పెద్ద కూతురు ఆశ్రిత సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఖమ్మం లోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామరెడ్డి కోసం ఆశ్రిత ప్రచారం చేస్తున్నారు. ఈసారి ఖమ్మం లోక్ సభ స్థానం మీద ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఈ స్థానంపై తీవ్రస్థాయిలో పోటీ ఉంది. ఓవైపు బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీజేపీ నుంచి తాండ్ర వినోద్ రావు పోటీ చేస్తున్నారు. అలాగే ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. హీరో



విక్టరీ వెంకటేశ్ ల వియ్యంకుడు రామసహాయం రాఘురామ రెడ్డి కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. అయితే రాఘురామరెడ్డి కోసం వెంకటేశ్ ప్రచారం చేస్తున్నారని టాక్ వినిపించింది. కానీ వెంకీకి బదులుగా ఆయన పెద్ద కూతురు ఆశ్రిత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన మీటింగ్‌లో ఆశ్రిత పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని సమావేశానికి హాజరైన ఆశ్రిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అందురు ఓటు వేసి రఘురామరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రస్తుతం ఆశ్రిత ఎన్నికల ప్రచార వీడియో నెట్టింట వైరలవుతుంది. అయితే ఎన్నికల ప్రచారం వెంకటేశ్ పాల్గొంటారా ? అనేది తెలియాల్సి ఉంది.

# సరికొత్త కాన్సెప్ట్‌తో నయా సినిమా

**జై భీమ్ న్యూస్, సినిమా :**
సరికొత్త కాన్సెప్ట్‌తో నయా సినిమాతెలుగు చిత్ర పరిశ్రమలో నూతన దర్శకులు, నిర్మాతలు తీస్తోన్న చిత్రాలు విజయాన్ని సాధిస్తున్నాయి. కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్ట్ మేకర్స్ సమర్పణలో మద్దుల మదన్ కుమార్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సౌజన్య కావూరి నిర్మిస్తున్న ఈ మొదటి ప్రాజెక్ట్ ప్రొడక్షన్ నెం. 1కి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవల మణికొండలోని శివాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్, విరాజ్ అశ్విన్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో పురాణపండ శ్రీనివాస్ మాట్లాడుతూ, 'సినీ రంగంలోకి వస్తోన్న కొత్త తరంలో కూడా ఎందరో ప్రతిభా సామర్థ్యాలతో అద్భుతాల్ని ఆవిష్కరిస్తున్నారు. ఏ విత్తనంలో ఎంతటి అద్భుత మహా వృక్షం దాగుందో తెలియకుండా విశ్లేషించకూడదు. ఈ సిని మా తప్పకుండా మంచి విజయాన్ని సాధిం చి, యూనిట్ అందరికీ మంచి పేరు రావా లని ఆశిస్తున్నాను' అని అన్నారు. ముహూర్త పు సన్నివేశానికి హీరో



రవితేజ మహాదాస్య ంపై 'బేబీ' ఫేమ్ విరాజ్ అశ్విన్ క్లాప్ కొట్ట గా, రచయిత పురాణపండ శ్రీనివాస్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రానికి దియా, సంజీవ్ కోనేరు, వెంకట్ రమణారెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# ఆద్యంతం వినోదభరితం



**జై భీమ్ న్యూస్, సినిమా :**
ఆద్యంతం వినోదభరితంఅల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈనెల 3న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో డైలాగ్ రైటర్ అబ్బూరి రవి మీడియాతో మాట్లాడుతూ, 'ఈ కథ దర్శకుడు మల్లిది. ప్రతి ఒక్కరి జీవితంలో సెటిల్ అవ్వడం అంటే ఉద్యోగం రావడం, పెళ్లి కావడం. అయితే ఇప్పుడు పెళ్లి విషయంలో యావరేజ్ ఏజ్ మారిపోతుంది. ఒకప్పుడు ఇరవై ఏళ్ళు వచ్చిన తర్వాత చేసుకునేవారు. ఇప్పుడు ఎప్పుడు చేసుకుంటారో ఎవరికీ తెలీదు. అందరూ సెటిల్మెంట్ గురించే మాట్లాడతారు. ఈ సినిమాలో ఒక మాట వుంటుంది. 'సెటిల్మెంట్ అంటే ఉద్యోగం, పెళ్లి కాదు.. మనకి ఒక అవసరం వచ్చినపుడు పక్కవాడి దగ్గర చేయి చాచకపోవడం". ఇప్పుడు కొన్నింటికి అర్థాలు మారిపోయాయి. పెళ్లి అనేది పూర్తిగా శాస్త్రోక్తమైనది. పెళ్లిలో జీలకర్ర బెల్లం పెట్టడం వెనుక సైన్స్ వుంది.

జీలకర్ర బెల్లంలో కరెంట్ ప్రవహిస్తుంది. ఇద్దరి ఎనర్జీని బ్యాలెన్స్ చేసే ప్రక్రియ అది. ఆ సమయంలో ఆత్మ స్థానాన్ని చూడామని చెబుతారు. ఇంత శాస్త్రం వున్న పెళ్లిని లెక్కలేకుండా చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. నిజానికి ఇది సీరియస్ టాపిక్. ఇలాంటి సబ్జెక్ట్‌ని వినోదాత్మకంగా చెబుతూనే ఎమోషనల్

కనెక్ట్ చేసేలా చూపించడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా సందేశం ఇవ్వడం లాంటిది ఉండదు. ఈవీవీ క్లాసిక్ సినిమా టైటిల్‌లో నరేష్ అద్భుతంగా నటించారు' అని చెప్పారు.

## సన్ రైజర్స్ జట్టులో కీలక మార్పులు..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ప్రస్తుత ఐపిఎల్ లో మొన్నటిదాకా పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగిన హైదరాబాద్ జట్టు.. వరుసగా రెండు మ్యాచ్లు ఓడిపోయింది. దీంతో టేబుల్ లో ఐదవ స్థానానికి దిగజారింది. ప్లే ఆఫ్ ఆశలను సంక్లిష్టం చేసుకుంది. దీంతో ఆ జట్టు ప్లే ఆఫ్ వెళ్లాలంటే వచ్చే మ్యాచ్ లలో విజయం సాధించాలి. ఇందులో భాగంగా సొంత మైదానంలో గురువారం బలమైన రాజస్థాన్ రాయల్ జట్టుతో ఆరెంజ్ ఆర్మీ తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలుపు హైదరాబాద్ కు అత్యంత కీలకం. ఈ సీజన్లో సంచలన బ్యాటింగ్ తో హైదరాబాద్ ఆటగాళ్లు అద్భుతాలు చేశారు. కానీ గత రెండు మ్యాచ్లలో దారుణమైన ఆటతీరు ప్రదర్శించి ఓడిపోయారు. బెంగళూరు చేతిలో 38, చెన్నై చేతిలో 78 రన్స్ తేడాతో వరుసగా రెండు పరాజయాలను నమోదు చేసుకున్నారు. వాస్తవానికి చేజింగ్ విషయంలో హైదరాబాద్ ఆటగాళ్లు విపరీతమైన అభద్రతా భావానికి లోనవుతున్నారు. ఒత్తిడిలో వెంటవెంటనే వికెట్లను సమర్పించుకుంటున్నారు. ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే హైదరాబాద్ జట్టు కచ్చితంగా గెలవాలి. అందువల్ల రాజస్థాన్ జట్టుతో జరిగే మ్యాచ్లో ఎలాగైనా విజయం సాధించాలని కమిన్స్ ఆధ్వర్యంలో ఆరెంజ్ ఆర్మీ గట్టి పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్లో విక్టరీని అందుకొని ప్లే ఆఫ్ సమరంలో బలమైన అడుగులు వేయాలని భావిస్తోంది. ఇక ఇప్పటికే ఈ సీజన్లో టేబుల్ టాపర్ గా రాజస్థాన్ జట్టు కొనసాగుతోంది. ప్లే ఆఫ్ ఆశలను దాదాపు ఖాయం చేసుకుంది. హైదరాబాద్ జట్టును ఓడించి అధికారికంగా ప్లే ఆఫ్ చేరాలని రాజస్థాన్ జట్టు భావిస్తోంది. దీంతో ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయం. హైదరాబాద్ జట్టుకు రాజస్థాన్ జట్టుతో జరిగే మ్యాచ్ అత్యంత కీలకంగా కావడంతో.. పలు మార్పులు, చేర్పులు చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్ ఆటగాడు మార్క్రం పై వేటు వేసింది. కొంతకాలంగా అతని ఆట తీరులో నిలకడలేమి కనిపిస్తోంది.

## గొడవపడ్డ తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా..
## మధ్యలో రోహిత్ శర్మ..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
వరుస ఓటములతో పరువు మొత్తం పోగొట్టుకొని.. ప్లే ఆఫ్ నుంచి దాదాపు నిష్క్రమించిన ముంబై జట్టు.. ఆటో తీరుతోనే కాదు.. ఆటగాళ్ల ప్రవర్తన తీరుతోనూ అభాసుపాలవుతోంది. ముంబై జట్టు చెందిన కీలక ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్ లో గొడవ పడడం సంచలనానికి దారితీసింది. ముంబై జట్టుకు ఈ సీజన్లో హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. మరో ఆటగాడు తిలక్ వర్మ ఆ జట్టులో అత్యంత కీలకంగా ఉన్నాడు. హార్దిక్ పాండ్యాకు, తిలక్ వర్మకు మధ్య మంచి బాండింగ్ ఉంది. గతంలో వీరిద్దరూ డ్రెస్సింగ్ రూమ్ కూడా షేర్ చేసుకున్నారు. వీరిద్దరూ భారత క్రికెట్ జాతీయ జట్టులో కలిసి ఆడారు. అయితే అలాంటి ఆటగాళ్లు గొడవ పడడం చర్చకు దారి తీస్తోంది. ఇటీవల ఢిల్లీ జట్టుతో జరిగిన మ్యాచ్ తర్వాత హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ మధ్య గొడవ జరిగిందని సమాచారం. ఢిల్లీ జట్టుతో జరిగిన మ్యాచ్ లో తిలక్ వర్మ ఆడిన తీరు పట్ల హార్దిక్ పాండ్యా తీవ్ర అసహనానికి గురైనట్టు తెలుస్తోంది. దీంతో డ్రెస్సింగ్ రూమ్ లో అందరి ముందే అతడు తిలక్ వర్మపై ఆగ్రహం వ్యక్తం చేశాడని ప్రచారం జరుగుతోంది. దీనికి తిలక్ వర్మ కూడా గట్టి రిప్లై ఇచ్చాడని సమాచారం. ఇద్దరి మధ్య మాటలు పెరిగి బాహాబాహికి దిగారని తెలుస్తోంది. వివాదం మరింత ముదిరే ప్రమాదం ఉన్న నేపథ్యంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మధ్యలో ఎంట్రీ ఇచ్చాడట. అటు తిలక్ వర్మ, ఇటు హార్దిక్ పాండ్యాతో చర్చలు జరిపి, గొడవను సద్దుమణిగించాడట. ఢిల్లీ జట్టుపై ముంబై ఓడిపోయిన తర్వాత.. తిలక్ వర్మ ఆట తీరుపై హార్దిక్ పాండ్యా చేసిన వ్యాఖ్యలే ఈ గొడవకు కారణమట. వాస్తవానికి ఏ జట్టు కెప్టెన్ అయినా.. ఆటగాడు సరిగ్గా ఆడకపోతే అతడితో వ్యక్తిగతంగా చర్చించాలి. లేదా కోచ్ ముందు మాట్లాడాలి. డ్రెస్సింగ్ రూమ్ లో అందరి ముందు అలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇంతవరకూ చూడలేదని సీనియర్ ఆటగాళ్లు అంటున్నారు.

# పంజాబ్ ఘన విజయం



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్‌కింగ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో ఈ మైదానంలో ఆడిన అన్ని మ్యాచుల్లోనూ నెగ్గిన చెన్నైకు పంజాబ్ కింగ్ చెక్ పెట్టింది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 162పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు 17.5ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసి గెలిచింది. ఛేదనలో భాగంగా పంజాబ్ బ్యాటర్లు బెయిర్‌స్టో(46), రూసో(43)కి తోడు చివర్లో శశాంక్ సింగ్(25), కెప్టెన్ సామ్ కర్రన్(26) బ్యాటింగ్‌లో రాణించారు. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్(13) మాత్రమే నిరాశపరిచాడు. అంతకుముందు పంజాబ్ కింగ్స్ బౌలర్ల ధాటికి చెన్నై టాపార్డర్ బ్యాటర్లు ఔటవ్వగా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(62) ఒంటరి పోరాటం చేశాడు. పంజాబ్ స్పిన్నర్ హర్‌ప్రీత్ బ్రార్ తొలుత చెలరేగినా గైక్వాడ్ కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి.. అర్ధ సెంచరీతో ఆదుకున్నాడు. అజింక్యా రహానే(29), ఇంప్యాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ(21) బ్యాట్ ఝుళిపించారు. టాస్ ఓడిన చెన్నైకి ఓపెనర్లు శుభారంభమిచ్చారు. తొలుత ఆచితూచి ఆడిన రుతురాజ్ గైక్వాడ్.. అజింక్యా రహానేలు ఆతర్వాత బ్యాట్ ఝుళిపించడం మొదలుపెట్టారు.

దాంతో, పవర్ ప్లే(6 ఓవర్లు)లో చెన్నై వికెట్ కోల్పోకుండా 55 పరుగులు చేసింది. పవర్ ప్లేలో పటిష్ట స్థితిలో నిలిచిన చెన్నైని హర్‌ప్రీత్ బ్రార్ వరుసగా రెండు వికెట్లు పడగొట్టి దెబ్బతీశాడు. ఒకే ఓవర్లో అజింక్యా రహానే, శివం దూబేలను ఔట్ చేసి పంజాబ్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత వచ్చిన రవీంద్ర జడేజా(2)ను రాహుల్ చాహర్ ఎల్బీగా వెనక్కి పంపి చెన్నైను మరింత కష్టాల్లోకి నెట్టాడు. 70 పరుగులకే 4 వికెట్లు పడిన జట్టును సమీర్ రిజ్వీ(21)తో కలిసి ఒడ్డున పడేసే ప్రయత్నం చేశాడు. నాలుగో వికెట్‌కు 37 పరుగులు జతచేసిన ఈ జోడీని రబడా విడదీశాడు. రిజ్వీ తర్వాత క్రీజులోకి వచ్చిన మోయిన్ అలీ(15)తో గైక్వాడ్ వేగంగా పరుగులు రాబట్టే ప్రయత్నం చేశాడు. పంజాబ్ కెప్టెన్ సామ్ కరన్ వేసిన ఓవర్లో తొలి సిక్సర్ బాది అర్ధ సెంచరీ సాధించాడు. అలీ సైతం సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అయితే.. 18వ ఓవర్లో అర్ష్‌దీప్ సూపర్ యార్కర్‌తో గైక్వాడ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

# వరుస ఓటముల్లో ఉన్న హార్దిక్ పాండ్యాకు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా నిలిచిన ముంబై జట్టుకు.. ఈ సీజన్ కూడా అంతగా కలిసి రావడం లేదు. వరుస ఓటములతో ఆ జట్టు ఇప్పటికే ప్లే ఆఫ్ ఆశలపై నీళ్లు చల్లుకుంది. మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్లో లక్నో జట్టుపై ఓటమిపాలైంది. దీంతో ముంబై అభిమానులు నిరాశలో కూరుకుపోయారు. ఆ జట్టు ఆటగాళ్లు కూడా నిర్వేదంలో మునిగిపోయారు. ఈ సీజన్లో ఏడు ఓటములు ఎదుర్కొన్న ముంబై జట్టు.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది. ఈ ఓటముల బాధ నుంచి తేరుకోకముందే, ముంబై జట్టు కెప్టెన్ కు ఐపీఎల్ నిర్వాహక కమిటీ షాక్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. మంగళవారం రాత్రి లక్నో జట్టుతో జరిగిన మ్యాచ్లో ముంబై జట్టు ఓటమిపాలైంది. వాస్తవానికి ఈ మ్యాచ్ గెలిస్తేనే ముంబై జట్టుకు ప్లే ఆఫ్ ఆశలు ఎంతో కొంత ఉండేవి. కానీ, గెలవాల్సిన

మ్యాచ్ లో చేజేతులా ముంబై జట్టు ఓడిపోయింది. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఇలా మూడు విభాగాల్లో ముంబై జట్టు అత్యంత నాసిరకమైన ఆట తీరు ప్రదర్శించింది. అయితే ఈ మ్యాచ్ లో ముంబై జట్టు స్లో ఓవర్ రేటు కొనసాగించింది. దీంతో ఐపీఎల్ నిర్వాహక కమిటీ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, జట్టులోని ఆటగాళ్లపై చర్యలు తీసుకుంది. ఈ సీజన్లో ఇప్పటికే స్లో ఓవర్ రేట్ కొనసాగించాడని ఐపీఎల్ నిర్వాహక కమిటీ హార్దిక్ పాండ్యాను ఓ సారి హెచ్చరించింది. మరోసారి ఈ తప్పు జరగకూడదని సూచించింది. అయినప్పటికీ, హార్దిక్ పాండ్యా తన తీరు మార్చుకోలే దు. లక్నో జట్టుతో జరిగిన మ్యాచ్లో స్లో ఓవర్ రేట్ కొనసాగించి ఐపీఎల్ నిర్వాహక కమిటీ ఆగ్రహానికి గురయ్యాడు. అంతేకాదు అతడి మ్యాచ్ ఫీజులో 24 లక్షల కోతకు గురయ్యాడు. మిగతా ఆటగాళ్లకు ఒక్కొక్కరికి ఆరు లక్షల చొప్పున కోతకు గురయ్యారు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన లక్నో జట్టు.. ముంబై జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. లక్నో బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ముంబై 144 రన్స్ కే పరిమితమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా డక్ ఔట్ అయ్యాడు.

మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐదు బంతులు ఎదుర్కొని నాలుగు పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు.

# అత్యంత ప్రమాదకరంగా ఇంగ్లాండ్ జట్టు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
జూన్ రెండవ తేదీన వెస్టిండీస్, అమెరికా వేదికలుగా టీ - 20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. అన్ని దేశాలు జట్లను ప్రకటించాయి. న్యూజిలాండ్ ముందుగా తమ జట్టును ప్రకటించింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, భారత్, ఆస్ట్రేలియా వరుసగా తమ ఆటగాళ్ల జాబితాను ఐసీసీకి పంపించాయి. ఈ జట్లలో డిపెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ అన్నిటికంటే డేంజరస్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఇంగ్లాండ్ జట్టు ప్రకటించిన ఆటగాళ్లలో అందరూ అత్యంత ప్రతిభావంతులు. ప్రతి ఆటగాడు మంచినీళ్లు తాగినంత ఈజీగా సిక్సర్లు కొట్ట గలడు. బంతులతో మాయ చేయగలడు. ఫీల్డింగ్ లోనూ అనితర సాధ్యమైన వేగంగా కదలగలడు. దీంతో ఇంగ్లాండ్ జట్టుపై విశ్లేషకులకు అంచనాలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం ఉన్న జట్టును ఓడించడం ఇతర జట్లకు సాధ్యం కాదనే

అభిప్రాయాలు వినిపి స్తున్నాయి. ఇంగ్లాండ్ జట్టు ఓపెనర్లుగా కెప్టెన్ బట్లర్, ఫిల్ సాల్ట్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుత ఐపీఎల్లో వీరిద్ద రూ అద్భుతమైన ఫామ్ లో ఉన్నారు. మైదా నంతో సంబంధం లేకుండా దూకుడుగా ఆడుతున్నారు. వన్ డౌన్‌లో విల్ జాక్స్ సూపర్బ్ గా ఆడుతున్నాడు. ఇటీవల గుజరాత్ జట్టుపై జరిగిన మ్యాచ్లో బెంగళూరు తరఫున 31 బాల్స్ లో హాఫ్ సెంచరీ చేశాడు. కేవలం పది బంతుల్లోనే వంద పరుగులకు చేరుకున్నాడు. మిడిల్ ఆర్డర్ లో జానీ బెయిర్ స్టో, హ్యారీ బ్రూక్, లివింగ్ స్టోన్ భీకరంగా ఆడుతున్నారు. వీరు కొద్దిసే పు క్రీజు లో ఉంటే చాలు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలే. లోయర్ ఆర్డర్లో ఆడే మొయిన్ అలీ, సామ్ కరణ్, ఆర్చర్ కూడా భీకరమైన షాట్లు కొట్టగలరు. పదో స్థానంలో వచ్చే అదిల్ రషీద్ కూడా బ్యాట్‌తో సంచలనాలు సృష్టించగలడు.

# 2007 నాటి మ్యాజిక్‌ను రోహిత్ సేన రిపీట్ చేస్తుందా?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
టీ - 20 వరల్డ్ కప్ నకు అన్ని జట్లు తమ ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కూడా కూడా తమ 15 మంది ఆటగాళ్ల బృందం వివరాలను వెల్లడించింది. రోహిత్ శర్మను కెప్టెన్‌గా నియమించింది. 2022 టీ -20 వరల్డ్ కప్ లో ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన సెమీఫైనల్ లో భారత్ ఓడిపోయింది. అప్పటి వరల్డ్ కప్ లో ఆడిన 8 మంది ఆటగాళ్లు.. ప్రస్తుత జట్టులోనూ స్థానం సంపాదించుకున్నారు. యశస్వి జైస్వాల్, శివం దుబే వంటి వారు తొలిసారిగా ఈ కప్ లో చోటు దక్కించుకున్నారు. ఇక విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఆడుతున్న కప్ ఎనిమిదవది. 2007లో టి20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్న రోహిత్ శర్మకు..

ఇది తొమ్మిదవ టి20 వరల్డ్ కప్. అప్పుడు ఆటగాడిగా ఉన్న అతను.. ఇప్పుడు భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.. సంజు సాంసన్, రిషబ్ పంత్ వంటి వారు అవకాశాలను దక్కించుకున్నారు. రవీంద్ర జడేజా, కులదీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, అక్షర్ పటేల్ వంటి వారు స్పిన్ బౌలింగ్, అర్ష్ దీప్ సింగ్, సిరాజ్, బుమ్రా, హార్దిక్ పాండ్యా పేస్ బౌలింగ్ భారాన్ని మోస్తారు. 2007లో దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన ప్రారంభ టి20 వరల్డ్ కప్‌ను భారత జట్టు గెలుచుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు మరో టి20 వరల్డ్ కప్ భారత్ సాధించలేకపోయింది.

ఈ నేపథ్యంలో త్వరలో జరిగే టి20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించి, ట్రోఫీ దక్కించుకోవాలని భావిస్తోంది. ఈ ట్రోఫీలో భాగంగా న్యూయార్క్ వేదికగా భారత్ జూన్ 5న ఐర్లాండ్ జట్టుతో తలపడుతుంది.

జూన్ 9న పాకిస్తాన్ జట్టుతో ఆడుతుంది. జూన్ 12న న్యూయార్క్ వేదికగా అమెరికాతో తలపడుతుంది. జూన్ 15న ఫ్లోరిడావేదికగా కెనడా జట్టుతో ఆడుతుంది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# ఉల్లిపాయలు తినకపోతే ఏమి అవుతుంది?


**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**



ప్రపంచవ్యాప్తంగా వంటలో ఉపయోగించే కూరగాయల లో ఉల్లిపాయ ఒకటి. బర్గర్ నుంచి స్టైర్ ఫ్రైస్ వరకు ప్రతిదానిలో ఉల్లిని జోడిస్తుంటారు. కొందరికి దీని రుచి నచ్చదు. ఉల్లిపాయలను పచ్చిగా తింటే నోటి దుర్వాసన రావడానికి కూడా ఇదే కారణం. అయితే ఉల్లి ఒక నెల రోజులపాటు అస్సలు తినకపోతే మన శరీరంలో ఏం జరుగుతుందో ఎప్పుడైనా అలోచించారా? ఉల్లిపాయలు కేవలం ఆహారానికి అదనపు రుచిని అందించేవి మాత్రమే కాదు. ఇవి శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, బి6, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ, కణాల పెరుగుదల, ఆరోగ్యకరమైన జీవక్రియను నిర్వహించడానికి ఆహారంలో ఉల్లిపాయలు తప్పక తీసుకోవాలి. అంతేకాకుండా ఉల్లిపాయలు అల్లైల్ ప్రొపైల్ డైసల్ఫైడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ లక్షణాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఉల్లిపాయల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు ఇది చాలా అవసరం. వీటిని ఆహారంలో తొలగించడం వల్ల ఫైబర్ తీసుకోవడం తాత్కాలికంగా తగ్గుతుంది. ఫలితంగా మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఉల్లిపాయల్లో అల్లిసిన్, క్వెర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

# వేడి వాతావరణం వల్ల తలనొప్పి వస్తోందా?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**



ప్రతి వ్యక్తికి కొన్ని సాధారణ ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వాటిలో దగ్గు, జలుబు, తలనొప్పి వంటివి సహజం. ఇవన్నీ అలా వచ్చి ఇలా వెళ్లిపోతాయి. శరీరం బాగా అలసిపోతేనో, వాతావరణ మార్పుల వల్లనో, శరీరంలో నీరు తక్కువైనప్పుడో, ఆకలిగా అనిపించినప్పుడో తలనొప్పి వస్తూ ఉంటుంది. అయితే ఇలా మాత్రమే కాకుండా వేడికి కూడా కొందరికి తలనొప్పి వస్తుంది. అసలు ఇదెలా వస్తుంది? దీన్ని నివారించడం ఎలా? తెలుసుకుంటే..అధిక ఉష్ణోగ్రత లేదా వేడికి గురైనప్పుడు వేడి తలనొప్పి వస్తుంది. శరీరం వేడెక్కినప్పుడు దాని ఉష్ణోగ్రత సరిగ్గా నియంత్రించలేకపోవడం వల్ల తలలో నరాలు ఒత్తిడికి గురవుతాయి. ఈ కారణంగా వేడి తలనొప్పి వస్తుంది. సూర్యరశ్మికి గురికావడం, వేడి వాతావరణంలో ఎక్కువగా శారీరక శ్రమ చేయడం, ఆవిరి స్నానాలు వంటివి ఎక్కువగా చేయడం వల్ల వేడి తలనొప్పి వస్తుంది.చెమట ద్వారా శరీరం కోల్పోయే ద్రవాలను భర్తీ చేయడానికి శరీరానికి ఎక్కువ నీరు అవసరం. నీరు తగినంత తీసుకోని పక్షంలో తలనొప్పి వస్తుంది. శరీరం డీహైడ్రేట్ అయితే శరీరంలో సెరోటోనిన్ స్థాయి కూడా ప్రభావితం అవుతుంది. ఇది తలనొప్పిని మరింత ఎక్కువ చేస్తుంది.

**లక్షణాలు..**

వేడి తలనొప్పి వచ్చినప్పుడు వికారం, తలతిరగటం, కండరాల తిమ్మిరి, కండరాలు బిగుసుకుపోయినట్టు ఉండటం, మూర్ఛపోవడం, పల్స్ చాలా బలహీనంగా ఉండటం వంటి లక్షణాలు ఉంటాయి.ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో ఆరుబయట గడపకూడదు. రోజులో అత్యంత వేడిగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకూడదు.వేడి తలనొప్పి రావడానికి ముఖ్యమైన కారణాలలో శరీరంలో తేమ కోల్పోవడం ఒకటి. కాబట్టి శరీరంలో నీటి లోటు లేకుండా చూసుకోవాలి. ముఖ్యంగా బయటకు వెళ్లినప్పుడు నీరు బాగా త్రాగాలి.తలనొప్పి రాకుండా ఉండేందుకు తలకు టోపి ధరించాలి. అలాగే కళ్లకు సన్ గ్లాసెస్ ధరించడం వల్ల సూర్యకాంతికి కళ్లు ప్రభావం చెందకుండా ఉంటాయి. కాటన్ దుస్తులు ధరిస్తే చెమట, వేడి నుండి మంచి ఉపశమనం ఉంటుంది.శరీరంలో ఎలక్ట్రోలైట్లు లోపిస్తే కూడా తలనొప్పి వస్తుంది. ఎలక్ట్రోలైట్లు భర్తీ చేసే పానీయాలు తీసుకోవాలి.తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త పడాలి. పోషకాలు, నీటి కంటెంట్ అధికంగా ఉన్న ఆహారాలు తీసుకోవాలి. సమతుల్య ఆహారం శరీరానికి అందేలా చూసుకోవాలి. కెఫిన్ పానీయాలను దూరం పెట్టాలి.వేడి తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే దాన్ని అధిగమించడానికి కోల్ట్ థెరపీ ఉపయోగించాలి. ఉష్ణోగ్రతను సాధారణ స్థితికి తీసుకురావడానికి చల్లని లేదా ఐస్ ప్యాక్ ఉపయోగించాలి.

# ఎండ మండుతోంది.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఎండలు మండుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి సూర్యుడు నిప్పు కణికలాగా సెగలు కక్కుతున్నాడు. దేశం మొత్తం ఇదే తీరుగా వాతావరణం ఉంది.. 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతోంది.. కొన్నిచోట్ల 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది.. దీనిని హీట్ వేవ్ అని పిలుస్తుంటారు. సాధారణంగా మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు మించిపోతే దానిని హీట్ వేవ్ అని పిలుస్తారు. మనదేశంలో హిమాలయ పర్వతాల పరిధిలో ఉన్న రాష్ట్రాలు కూడా హీట్ వేవ్ పరిస్థితులకు గురవుతున్నాయంటే వాతావరణం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వాతావరణం వల్ల డిహైడ్రేషన్, హీట్ క్రాంప్స్, హీట్ స్ట్రోక్ ల వంటివి చోటుచేసుకుంటాయి.



**హీట్ క్రాంప్స్:**

ఎడెర్నా వాపు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం 102 డిగ్రీల కంటే తక్కువగానే ఉంటుంది. రోగిలో నిసత్తువ కనిపిస్తుంది. నీరసం ఉంటుంది. కనీసం లేచి అడుగు తీసి అడుగు కూడా వేయలేరు. హీట్ ఎగ్జాషన్: ఎండ ప్రభావానికి గురైన వారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. అలసట ఉంటుంది. శరీరం బలహీనతకు గురవుతుంది. తల తిరుగుతుంది. భరించలేని తల నొప్పి ఇబ్బంది పెడుతుంది. ఏది తిన్నా వికారం, వాంతులవుతుంటాయి. కండరాలు తిమ్మిరి పడుతుంటాయి. విపరీతంగా చెమటలు వస్తుంటాయి.

**హీట్ స్ట్రోక్:**

ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ అంటే 104 డిగ్రీల ఫారన్ హీట్ లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో మతిమరుపు లక్షణాలు కనిపిస్తాయి. మూర్ఛ లేదా కోమ వంటివి సంభవిస్తాయి. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. సకాలంలో ఆసుపత్రికి వెళ్ళకుంటే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. పై మూడింటికి గురైనప్పుడు.. దాహం వేయకపోయినప్పటికీ తగినంత నీరు తాగాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం మూడున్నర వరకు బయటకు వెళ్ళకూడదు. ఎటువంటి పనీ చేయకూడదు. మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు మధ్య వంటలు చేయకూడదు. కాలినడకన బయటికి వెళ్లకూడదు. తేలికైన లేదా లేత రంగు, వదులుగా ఉన్న దుస్తులను ధరించాలి. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు కఠినమైన పనులు చేయకూడదు. ప్రయాణాలు చేసేటప్పుడు వాటర్ బాటిల్ పక్కన ఉంచుకోవాలి. ఆల్కహాల్, టీ, కాఫీలు, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇవి కార్బోనేటెడ్ శీతల పానీయాలు. ఇవి శరీరాన్ని త్వరగా డీహైడ్రేట్ చేస్తాయి. బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా గొడుగు తప్పక ఉపయోగించాలి. తల, మెడ, ఇతర శరీర భాగాలపై తడి వస్త్రాన్ని ఉంచుకుంటే వేడి నుంచి కొంతలో కొంత ఉపశమనం లభిస్తుంది. మజ్జిగ, నిమ్మరసం, ఇతర పండ్ల రసాలను తీసుకుంటే శరీరానికి సత్వర శక్తి లభిస్తుంది.

# పిల్లలకు హార్లిక్స్, బోర్నవీటా తాగిస్తున్నారా..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

చిన్నపిల్లల్లో శారీరక ఎదుగుదల కోసం చాలామంది తల్లిదండ్రులు ఉదయం తాగించే పాలల్లో హార్లిక్స్ లేదా బోర్నవీటా కలుపుతారు. దానివల్ల పిల్లలకు శక్తి లభిస్తుందని.. వారు బలవంతులవుతారని తల్లిదండ్రుల నమ్మకం. వాటి తయారీ కంపెనీలు చేసే ప్రచారం కూడా అలానే ఉంటుంది. గత దశాబ్దాల నుంచి ఈ తంతు ఇలానే సాగుతోంది. ఫలితంగా వీటిని తయారు చేసే హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీ వేలకోట్లకు ఎదిగిపోయింది. పైగా వీటికి హెల్త్ డ్రింకులు అనే పేరు పెట్టింది. అయితే మంచి వెనుక చెడు ఉన్నట్టు.. ఈ హెల్త్ డ్రింకుల తయారీలో ఆ కంపెనీ చక్కెర ను అధికంగా కలుపుతున్నట్టు తేలింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీ పై ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్త్ డ్రింక్ అనే పేరును తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. పిల్లలకు హార్లిక్స్, బోర్నవీటా తాగించడం సరికాదని ఓ వ్యక్తి కీలకమైన ప్రశ్న లేవనెత్తాడు. దానికి సంబంధించిన ఒక వీడియోని కూడా రూపొందించాడు. దాన్ని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడంతో లక్షలాదిమంది వీక్షించారు. అనంతరం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ దృష్టికి ఈ విషయం వెళ్ళింది. ఈ డ్రింక్స్ సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయా? అని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేయడంతో హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ విక్రయించే హార్లిక్స్, బూస్ట్ వంటి ఉత్పత్తులను హెల్త్ డ్రింక్స్ జాబితా నుంచి తొలగించింది. ఇక నుంచి వీటిని ఫంక్షనల్ న్యూట్రిషనల్ డ్రింక్స్ పేరుతో హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ విక్రయించనుంది. ఆ కంపెనీకి సంబంధించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రితీష్ తివారీ ఈ విషయాన్ని విలేకరుల ఎదుట ప్రకటించారు. తాజాగా తాము తీసుకున్న ఈ నిర్ణయం ఉత్పత్తిని, కచ్చితంగా, పారదర్శకంగా అందించేందుకు తోడ్పడుతుందని వెల్లడించారు. ఆ వీడియో చర్చనీయాంశమైన తర్వాత మాల్ట్ ఆధారిత డ్రింక్స్ వల్ల కలిగే ప్రయోజనాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. హిందుస్థాన్ యూనిలీవర్ వంటి కంపెనీ చక్కర అధికంగా కలపడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం కూడా ఉంది.. మరోవైపు చిన్న పిల్లల వైద్య నిపుణులు కూడా కేంద్ర వాదనలతో ఏకీభవించారు. హిందుస్థాన్ యూనిలీవర్ తయారు చేస్తున్న ఆ ఉత్పత్తుల్లో చక్కర పిల్లల ఆరోగ్యానికి సరికాదని నిరూపించారు.




# పసుపు ఇలా వాడారంటే తలలో చుండ్రు ఇట్టే మాయం!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

భారతీయుల వంట గదుల్లో పసుపు తప్పనిసరిగా ఉంటుంది. ఇది లేకుండా వంట పూర్తి కాదంటే అతిశయోక్తి కాదు. ఆరోగ్యంలోనే కాదు అందంలో పసుపుకు డిమాండ్ ఎక్కువే. మొటిమల నుండి టాన్ వరకు, పసుపు వేలాది చర్మ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా జుట్టు సంరక్షణలో పసుపు వినియోగించారా? జుట్టు రాలడం, చుండ్రు, జుట్టు పెరుగుదలలో పసుపు ప్రత్యేక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పసుపులో అనేక జుట్టు సంబంధిత సమస్యలకు పరిష్కరిస్తుంది. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది జుట్టు రాలడం, తల దురద, చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుంచి హెయిర్ ఫోలికల్స్ ను రక్షిస్తాయి. పసుపు తలపై యాంటీ ఫంగల్ పదార్థంగా పనిచేస్తుంది. ఇది ఫంగస్‌తో పోరాడి, చుండ్రును నివారిస్తుంది. పసుపు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందించడం ద్వారా బలమైన జుట్టును అందిస్తుంది. అయితే జుట్టు సంరక్షణలో పసుపును ఎలా వినియోగించాలంటే.. రోజువారీ షాంపూలో 1 టీస్పూన్ పసుపు పొడిని కలుపుకోవాలి. దీనిని స్కాల్ప్ శుభ్రం చేయడానికి ఉపయోగించాలి. ఇది చుండ్రు నివారణతో పాటు జుట్టు వేగంగా పెరిగేలా చేస్తుంది. అలాగే 1/4 కప్పు కొబ్బరి నూనెలో 1 టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. షాంపూ చేయడానికి 30 నిమిషాల ముందు ఈ నూనెను తలకు, జుట్టుకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. ఇది జుట్టును మృదువుగా మార్చడంలో సహాయపడుతుంది. 1/2 కప్పు పుల్లని పెరుగులో 2 స్పూన్ల ఆలివ్ ఆయిల్, 2 స్పూన్ల పసుపు పొడి వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు, తలకు పట్టించి 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM